నవతెలంగాణ 1
మెదక్
మంగళవారం | 18 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా

నవతెలంగాణ-అమీన్‌పూర్



ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ నందవరం నరసింహగౌడ్ అన్నారు. అమీన్ పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బృందావన్ టీచర్స్ కాలనీలో సోమవారం ఏర్పాటు చేసిన శ్రీ అభయ ఆంజనేయ, శివ పంచాయతన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ అభివృద్ధి కోసం లక్ష ఇరువై ఆరు వేలు ఆలయ నిర్వాహకులకు అందించారు. అనంతరం మాజీ వైస్ చైర్మెన్ నందారం నరసింహగౌడ్‌తో పాటు పలువురు ముఖ్యులను ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భాశెట్టి కృష్ణ, స్థానిక నాయకులు దాసుయాదవ్, ఇంద్రేశం జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-న్యాల్‌కల్



2008 సంవత్సర డీఎస్సీ ద్వారా ఎన్నికైన 12 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులు న్యాల్కల్ మండలంలో విధుల్లో చేరనున్నారని ఎంఈఓ మారుతి రాథోడ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎంఈఓ కార్యాలయంలో నియామక పత్రాలతో వారు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎంఈఓ, సిబ్బంది అభినందనలు తెలిపారు. అంకితభావంతో విధులు నిర్వహించాలని ఎంఈఓ సూచించారు. కాగా ఖలీల్‌పూర్, న్యామతబాద్, రామ్‌తీర్థం, గుంజేటి ప్రాథమిక పాఠశాలలో నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు ఉపాధ్యాయులు పాండయ్య, రవి తదితరులున్నారు.



కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నరోత్తం

నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం గజ్వేల్ ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ వై.నరోత్తం కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ నియోజకవర్గం నుంచి త్వరలోనే ఉద్యమం ప్రారంభిద్దామని కేసీఆర్ తెలిపారని నరోత్తం చెప్పారు.



న్యామతబాద్‌లో నిమ్జ్ భూ సేకరణ గ్రామసభ

నవతెలంగాణ-న్యాల్‌కల్

నిమ్జ్ భూ సేకరణ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఈ నేపథ్యంలోనే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆదేశాలతో.. న్యామతాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిమ్జ్ భూ సేకరణపై రైతులు, గ్రామస్తులకు సోమవారం అవగాహనా గ్రామసభ నిర్వహించారు. నిమ్జ్ భూ సేకరణకు జనరల్ అవార్డ్ పాస్ చేసేందుకు కాన్సెంట్ పై నిమ్జ్ రైతుల అభిప్రాయాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ తహసిల్దార్ భూపాల్, ఉప తహసిల్దార్ సతీష్, రాజిరెడ్డి, మండల గిర్దవర్ శ్యామ్ రావు, నిమ్జ్ అధికారులు సిద్ధారెడ్డి, పంచాయతీ సెక్రెటరీ తిరుపతి తదితరులున్నారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

నవతెలంగాణ-మునిపల్లి

తమకు చెందిన ఖాళీ స్థలంలో మూత్రవిసర్జన చేశాడనే నెపంతో వ్యక్తిపై దాడి చేస్తుండగా అడ్డుగా వచ్చిన కూతురిపై దాడికి పాల్పడంతో ఆమె మృతి చెందిన సంఘటనలో నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్టు మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు. మండలంలోని అంతారం గ్రామంలో తండ్రి ఇస్మాయిల్, కూతురు అలియా బేగం పై గ్రామానికి చెందిన వీరారెడ్డి, విజయరెడ్డిలు దాడి చేసి గాయపరచగా కూతురు అలియాబేగం కు తీవ్ర గాయాలయి చికిత్స పొందుతూ మరణించిన విషయం విధితమే. ఈ కేసులో నిందితులు ఇద్దరిని కొండాపూర్ వలయాధికారి వెంకటేష్ ఆధ్వర్యంలో అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నందున కేసు నమోదు చేసి వారిని రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై రాజేష్ నాయక్ చెప్పారు.



విద్య కేవలం పుస్తకాలకే పరిమితం కావొద్దు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

విద్య అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా.. విద్యార్థులు సృజనాత్మకత, నైపుణ్యం, సమాజ సేవాభావం కలిగి ఉండాలని సాహితి జూనియర్ యువ చైతన్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.కిషన్ అన్నారు. పట్టణంలోని వారాహి ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన కళాశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ కళాశాల విద్యార్థుల విజయాలు గర్వించదగినవిగా ఉన్నాయన్నారు. ఇది తమ అధ్యాపక బృందం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, కాలేజీ యాజమాన్యం అందించిన మార్గదర్శకత్వం ఫలితమన్నారు. ఎప్పుడూ కొత్త విషయాలను తెలుసుకోవాలనే ఆసక్తి, అంకితభావం, శ్రమ, మరియు నైతికతతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, నాటక ప్రదర్శనలు అందరినీ ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అనిల్ కుమార్, ఇంటర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ చారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బావను హత్య చేసిన కేసులో ఇద్దరికి రిమాండ్




నవతెలంగాణ-అమీన్‌పూర్

బావను హత్య చేసిన కేసులో ఇద్దరిని రిమాండ్‌కు తరలించారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం లింగాయపల్లి సొమ్లతాండ గ్రామానికి చెందిన భానోత్ గోపాల్ బతుకుదెరువు కోసం పదేండ్ల క్రితం భార్య లక్ష్మి , పిల్లలతో కలిసి అమీన్‌పూర్‌కు వచ్చి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.ఈ క్రమంలో 14వ తేదీ రాత్రి గోపాల్ చెత్త పారివేసి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. దాంతో కుటుంబ సభ్యులు తెలిసిన వాళ్ల దగ్గర ఆచూకీ కోసం వెతుకుతుండగా.. 15వ తేదీ సాయంత్రం అమీన్ పూర్ గ్రేవీ యార్డ్ వెనుక గల రాళ్లలో గోపాల్ మృతదేహం కనిపించింది. అయితే అతడి మృతిపై అనుమానం ఉన్నదని మృతుడి కుమారుడు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తులో భాగంగా పోలీసులు మృతుడి బామ్మర్ది నరేష్, నరేష్ మేనమామ దేవి సింగ్ లను నవ్య చౌరస్తా వద్ద సోమవారం అదుపులోకి తీసుకొని వారిని విచారించారు. ఏడాది క్రితం గోపాల్ నాయక్ పేరు మీద బ్యాంకు రుణంతో జెసీబీ తీసుకుని, రిస్క్ ఇన్సూరెన్స్‌తో పాటు అక్కను ఒప్పించి బావ గోపాల్ నాయక్ పేరు మీద ఎల్ఐసీ ఇన్సూరెన్స్‌ను బామ్మర్ది నరేష్ చేయించాడు. అయితే ఆరు నెలల వరకు జేసీబీ బాగా నడిచినా, తర్వాత నడవకపోవడంతో అప్పులు చేసిన నరేష్ బావ చనిపోతే రిస్క్ ఇన్సూరెన్స్, ఎల్ఐసీ ఇన్సూరెన్స్ వస్తాయని ఆశపడ్డాడు. దాంతో ఓ ప్రణాళిక ప్రకారం మద్యం తాగుదామని గోపాల్ నాయక్‌ను ఈనెల 14వ తేదీ రాత్రి పిలిపించి.. ఇంటి నుంచి తెచ్చుకున్న చున్నీతో అమీన్‌పూర్ స్మశాన వాటిక వెనుక ఉరివేసి మేనమామ దీవిసింగ్ సాయంతో హత్య చేశారు. అనారోగ్యంతో సాధారణ మృతి చెందాడని నమ్మించే యత్నం చేసేందుకు చూశారు. పోలీసులు తమదైన శైలిలో విచారణ చేపట్టడంతో వారు హత్య చేసినట్టు ఒప్పుకున్నారు. దాంతో వారిద్దరిని సోమవారం రిమాండ్ తరలించారు.

వెల్టూర్ పంచాయతీ సెక్రెటరీ సస్పెండ్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూర్ గ్రామపంచాయతీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ జనరల్ నిధుల్లో దుర్వినియోగం అవుతున్నాయని గ్రామ ప్రజలు కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైరైట్స్ సిసిఆర్) గతంలో దృష్టికి తీసుకువెళ్లారు. దాని ఆధారంగా సమాచార హక్కు చట్టం - 2005, సెక్షన్ 2 జె(1) ప్రకారం (సి సి ఆర్)సంస్థ తరఫున జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయగా.. అధికారులు పరిశీలించి వెంటూరు గ్రామ కార్యదర్శి పై సస్పెన్షన్ ఉత్వరులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను హర్షిస్తున్నట్టు స్టేట్ జాయింట్ సెక్రెటరీ ఎండి.అహ్మద్, అడ్వైజర్ కమిటీ సాయిలు సెక్రెటరీ, చరణ్ కాంత్, రత్నాకర్, చంద్రకాంత్, అశోక్ కుమార్ కాకర్ల సెంట్రల్ కమిటీ మెంబర్స్, స్టేట్ లీగల్ అడ్వైజర్ మణికంఠ,అశోక్ ,రాము, మైపాల్, సుభాష్ తెలిపారు.

కేసీఆర్ మళ్లీ సీఎం కావాలి

గ్రామీణ ప్రాంత ప్రజల కోరిక ఇది..

- మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు
- కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి హాజరు
- సిద్దిపేట క్రీడాకారులు జాతీయస్థాయి క్రీడల్లో ఆడాలన్నదేనా కోరిక

నవతెలంగాణ-సిద్దిపేట



కేసీఆర్ మళ్లీ సీఎం కావాలని గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారని, ఓటమి విజయానికి నాంది అని, మరో మూడు పర్యాయాలు బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ జన్మదిన సందర్భంగా సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్, నారాయణరావుపేట, నంగు నూరు మండలాల్లో గత కొన్ని రోజుల నుంచి జరిగిన కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ టోర్నమెంట్ ముగింపు సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్టేడియంలో ఏర్పాటు చేసిన బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే తెలంగాణలో మంచి పాలన కొనసాగిందని గ్రామీణ ప్రాంత ప్రజలే అంటున్నారని గుర్తు చేశారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కేసీఆర్ వైపే ఉంటామని ప్రజలు అంటున్నారని అన్నారు. కేసీఆర్ అన్ని రంగాల్లో ఆల్ రౌండర్ అని, సాధించిన తెలంగాణను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపారని గుర్తు చేశారు. 20-20 మ్యాచ్‌లు ఆడుతానని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డియే చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రేవంత్ రెడ్డివి 20-20 మ్యాచ్‌లు కావని అన్ని తొండి గండి మ్యాచ్ లే అని అన్నారు. కేసీఆర్ తెలంగాణ గ్రాఫ్‌ను పెంచితే రేవంత్ రెడ్డి ఆ గ్రాఫ్‌ను పడిపోయేలా చేశాడని ఆరోపించారు. గత 6 నెలల నుంచి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్‌కు వెళ్లకుండా పోలీసులను చుట్టు పెట్టుకొని పోలీస్ కమాన్ కంట్రోల్ రూమ్‌లో ఉంటు పాలన కొనసాగిస్తున్నాడన్నారు. తెలంగాణ భద్రాచలంకు చెందిన త్రిష అనే క్రీడాకారిణి వరల్డ్ కప్‌లో చాలా మంచిగా ఆడిందని, సిద్దిపేట క్రీడాకారులు సైతం జాతీయస్థాయి క్రీడల్లో ఆడాలన్నదే తన కోరిక అని అన్నారు. క్రీడాకారులకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. గత 15 నెలల నుంచి సిద్దిపేటలో ఒక్క అభివృద్ధి కార్యక్రమం జరగలేదని ఈ ప్రాంతంలో మంజూరైన వెటర్నటి కళాశాలను సైతం రేవంత్ రెడ్డి తన నియోజకవర్గమైన కొడంగల్ కు తరలించుకుపోయాడన్నారు. కేసీఆర్ అంటే ఒక శక్తి అని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటమి సహజమని, ఓడిన వారు గెలుపు కోసం కృషి చేయాలన్నారు.అనంతరం క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన జట్టుకు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బైక్‌పై నుంచి పడి గర్భిణి మృతి..

శంఖాపూర్ గ్రామ సమీపంలో ఘటన

నవతెలంగాణ-నార్సింగి



ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కిందపడి ఓ గర్భిణి మృతి చెందింది. ఈ ఘటన మండల పరిధిలోని శంఖాపూర్ వద్ద జాతీయ రహదారి 44పై సోమవారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహి ఉద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం.. చేగుంట మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రవళి సోమవారం రాత్రి 7:30 గంటల ప్రాంతంలో తన భర్త, పాపతో బైక్‌పై వెళ్తున్నది. ఈ క్రమంలో శంఖాపూర్ వద్దకు రాగానే రవళి ఒడిలో ఉన్న పాప జారిపోతున్నట్టు అనిపించి పాపను ఒడిసి పట్టుకునే తరుణంలో ఆమె వాహనం పై నుంచి జారి రోడ్డు పై పడింది. దాంతో ఆమెకు ఆమెకు తీవ్ర గాయాలు కాగా.. 108 వాహనంలో రామాయంపేట కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు.

సారవంతమైన మా భూములు వదిలేయండి

- నిమ్జ్ స్పెషల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్



న్యాల్కల్ మండలంలోని గుంజేటి గ్రామంలో ఉన్న సారవంతమైన భూములను.. అనేక రకాల పంటలు పండే భూములను పరిశ్రమల కోసం తీసుకోవడం సమంజసం కాదని.. ఆ భూములను తీసుకోవద్దని గుంజేటి రైతులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజుకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కార్యదర్శి బి.రామచందర్ మాట్లాడుతూ.. ఎన్నో రకాల పంటలు, ఆహార ధాన్యాలు, ఆయిల్ ధాన్యాలు, కూరగాయలు, వాణిజ్య పంటలు, పండ్ల తోటలు, ఏ పంటలు వేసిన పండే సారవంతమైన భూములను పరిశ్రమల ఏర్పాటు కోసం అని చెప్పి తీసుకోవడం సరికాదన్నారు. రైతు లకు అన్యాయమైన నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. గత ప్రభుత్వంలో పెద్దఎత్తున పోరాటం చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం అయినా సారవంతమైన భూములు వదిలేయాలన్నారు. స్వచ్ఛందంగా ఇచ్చిన భూముల్లోనే పరిశ్రమలు పెట్టాలని కోరారు. గత ప్రభుత్వం 2013 భూ సేకరణ చట్టానికి చాప్టర్ 2,3 రద్దుచేసి తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు.అలాంటి అన్యాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేయొద్దన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నారాయణరావు, అనిల్‌కుమార్, ప్రభాకర్, రాజేనేష్‌వల్లి, శంకర్,గుండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమం సీఐటీయూతోనే సాధ్యం

- సీఐటీయూ జిల్లా కోశాధికారి, కిర్బీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజయ్య
- కిర్బి పరిశ్రమలో 69 మందికి పెర్మనెంట్ లెటర్స్ అందజేత

నవతెలంగాణ-పటాన్‌చెరు



కార్మికుల సంక్షేమం కేవలం సీఐటీయూతోనే సాధ్యమని ఆ యూనియన్ జిల్లా కోశాధికారి, కిర్బీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజయ్య అన్నారు. మండలంలోని పాశ మైలారం పారిశ్రామిక వాడలో గల కిర్బీ పరిశ్రమలో పరిశ్రమ హెచ్‌ఆర్ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేందర్, సీఐటీయూ జిల్లా కోశాధికారి,కిర్బీ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రాజయ్య చేతుల మీదుగా కొత్తగా 69 మంది కార్మికులకు పెర్మనెంట్ లెటర్స్ అందజేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. గత అగ్రిమెంట్ సందర్భంగా సీఐటీయూ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు చేసిన వేతన ఒప్పందంలో భాగంగా పర్మనెంట్ చేయాలనే ఒప్పందం మేరకు 69 మందికి కొత్తగా పెర్మనెంట్ లెటర్స్ ఇవ్వడం జరిగిందన్నారు. కిర్బీ పరిశ్రమలో సీఐటీయూ వచ్చిన తర్వాతనే రెండు దఫాలుగా కొత్తగా కార్మికులకు పర్మనెంట్ లెటర్స్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత అగ్రిమెంటులో రాసుకున్న ప్రకారం మొత్తం కార్మికులందరికీ లెటర్స్ ఇచ్చామని, సీఐటీయూ ఉన్నచోట మాత్రమే కార్మికు లకు న్యాయం జరుగుతుందన్నారు.యూనియన్ జనరల్ సెక్రటరీ వీఎస్ రాజు మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పర్మనెంట్ చేయడం చాలా గొప్ప విషయమన్నారు, కార్మికు లందరూ పరిశ్రమ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తలారి శ్రీనివాస్, నాగప్రసాద్, బిలాల్, మహేశ్వర్ రెడ్డి, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

శానిటరీ వర్కర్స్ పెండింగ్ వేతనాలు చెల్లించాలి

- శ్రమ దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి
- సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్

నవతెలంగాణ-జోగిపేట



జోగిపేట ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ వర్కర్లకు మూడు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని.. తక్షణమే పెండింగ్ వేతనం చెల్లించాలని సీఐటీయూ ఆందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేతనాలు అడిగితే కార్మికులపై కాంట్రాక్టర్ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. కార్మికులను బెదిరించి శ్రమ దోపిడీ చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనం చెల్లించాలన్నారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించి కార్మికులను ఆదుకోవాలన్నారు. అనంతరం సూపరింటెండెంట్ డాక్టర్ సౌజన్యకు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు మల్లేశం,మల్లేశం, శ్రావణ్, హరి,రాజు,శేఖర్,సురేష్, భీమ్ రాజ్,జయమ్మ,లక్ష్మి,సుజాత,బాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మేకల కొట్టానికి నిప్పంటించిన దుండగులు

- 15 మేకలు మృత్యువాత

నవతెలంగాణ-జోగిపేట



అందోలు మండలం నాదులాపూర్ గ్రామంలో దారుణం జరిగింది. ఆదివారం అర్ధరాత్రి మూగజీవాల కొట్టానికి గుర్తుతెలియని దుండగులు నిప్పంటించడంతో అందులోని సుమారు 15 మేకలు మృత్యువాత పడ్డాయి. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. గ్రామంలోని కలాలి రమేష్‌కు చెందిన మేకలను ప్రతిరోజు మాదిరిగానే ఆదివారం సాయంత్రం ఇంటి వెనకాలే ఉన్న కొట్టంలో కట్టేశాడు. అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మేకల కొట్టానికి నిప్పంటించారు. దట్టమైన పొగ, మంటలు రావడంతో రమేష్ నిద్రలేచి.. ఇరుగు పొరుగు వారి సహకారంతో మంటలను అర్పివేసే ప్రయత్నం చేశాడు. అప్పటికే సుమారుగా 15 మేకల వరకు మృత్యువాత పడ్డాయి. సుమారుగా రూ.1.50 లక్షల వరకు నష్టం వాటిల్లిందని.. ప్రభుత్వం తరపున తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు. ఈ మేరకు జోగిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు నట్టు ఎస్సై పాండు తెలిపారు.

మహేంద్ర ప్రైడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ



నవతెలంగాణ-సదాశివపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహీంద్రా ప్రైడ్ వారి ఆధ్వర్యంలో ఏడు రోజులు విద్యార్థినులకు ట్రాన్స్‌ఫరబుల్ స్కిల్స్ అనే ప్రోగ్రాంలో శిక్షణ అందించనున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగాలకు సరిపడా ప్రావీణ్యతను అందించడానికి బాలికలకు శిక్షణ ఇవ్వనున్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బంగ్లాభారతి మాట్లాడుతూ.. టెక్నాలజీ రోజురోజుకు మారుతూ ఉంటుందని.. ఈ మారిన సాంకేతిక పరిజ్ఞానానికి ఉద్యోగాలకు సరిపడా శిక్షణ 7 రోజులు ఇస్తారన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్స్ అందజేస్తారన్నారు. ఈ ప్రోగ్రాం ద్వారా సుమారు 50 మంది విద్యార్థులకు శిక్షణ అందిస్తారన్నారు. భవిష్యత్తులో ఇటువంటి శిక్షణా తరగతులు మరిన్ని తమ కళాశాలలో నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ కళాశాలలో జరిగే ఇటువంటి శిక్షణా తరగతులను విద్యార్థులు ఉపయోగించుకొని రాబోయే కాలంలో మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్దులు, ఐక్యుసి కోఆర్డినేటర్ సర్వయ్య, డాక్టర్ పి మురళీకృష్ణ, నవ్యరేఖ, డా రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'డిజిటల్ హ్యుమానిటీస్'పై అధ్యాపక వికాస కార్యక్రమం

నవతెలంగాణ-పటాన్‌చెరు



గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లో 'డిజిటల్ హ్యుమానిటీస్'పై నాలుగు రోజుల అధ్యాపక వికాస కార్యక్రమాన్ని సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం, పాల్గొనేవారిని డిజిటల్ హ్యుమానిటీస్ యొక్క శక్తివంతమైన రంగానికి పరిచయం చేయడం, విద్యావేత్తలు, పరిశోధకుల మధ్య బలమైన బోధనా పద్ధతి, సంభాషణను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. కీలకమైన డిజిటల్ హ్యుమానిటీస్ లో సమకాలీన ధోరణులను అన్వేషించడానికి, వారి బోధన, పరిశోధన పద్ధతులను మెరుగుపరచడానికి అవసరమైన సాధనాలు, పద్ధతులతో వారిని సన్నద్ధం చేయడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ విభాగంలో పలు అంతర్దృష్టులు, నైపుణ్యాన్ని పంచుకునేలా విభిన్న వక్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని, గీతం అధ్యాపకులకు మార్గదర్శనం చేస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో పూణేలోని ఫ్లేమ్ విశ్వవిద్యాలయం నుంచి ప్రొఫెసర్ మాయా కీలక ప్రసంగం చేశారు. 'భారతదేశంలో కొత్త చరిత్రను గుర్తించడం: డిజిటల్ ఆర్కైవ్స్, పబ్లిక్ హిస్టరీ'పై లోతైన అవగాహనను కల్పిం చడమే గాక, భారతదేశంలో డిజిటల్ హ్యుమానిటీస్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. నిశాంత్ షాను ఉటంకిస్తూ, 'దేశంలో డిజిటల్ ఆధునికత విస్తృతంగా వైవిధ్య భరితంగా, అసమానంగా వస్తున్న నేపథ్యంలో జీవన పరిస్థితులు, శ్రమ, భాష ఎలా వేగంగా మారుతున్నాయో ప్రశ్నించడానికి, వాటి మ్యాప్ చేయడానికి డిజిటల్ హ్యుమానిటీస్ ను ఒక అవకాశంగా చూడాలి' అని ఆమె పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలను చర్చించడంలో, దాని చుట్టూ ఉన్న చర్చను తిరిగి మానవీకరించడంలో డిజిటల్ హ్యుమానిటీస్ ద్వంద్వ పనితీరును ప్రొఫెసర్ మాయ వివరించారు. మానవీయ శాస్త్రాలు, డిజిటల్, డేటా యొక్క భావనలు, ఈ రంగంలో డిజిటల్ ఆర్కైవ్‌ల కీలక పాత్రను చర్చించారు. డిజిటల్ సాధనాల లభ్యతను నొక్కి చెబుతూ, అవి డిజిటల్ ఆర్కైవ్ ల సృష్టిని ఎలా సులభతరం చేస్తాయో, పరిశోధకులు, విద్యావేత్తలను ఎలా శక్తివంతం చేస్తామో డాక్టర్ మాయ వివరించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆంగ్ల విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ డాక్టర్ డీ.ఆర్.పీ. చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. సదస్యులను స్వాగతించి, అతిథికి మొక్కను బహూకరించారు. గీతం మూడు ప్రాంగణాల నుంచి వచ్చిన అధ్యాపకులంతా ఈ అధ్యాపక వికాస కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఆంగ్లం, ఇతర భాషల విభాగాధిపతి డాక్టర్ సయంతన్ మండల్ ఈ కార్యక్రమ భావన, లక్ష్యాలను వివరించారు.మరో మూడు రోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఆసియా ఆర్ట్ ఆర్కైవ్ నుంచి డాక్టర్ నూపూర్ దేశాయ్ 'డిజిటల్, ఆర్కైవింగ్'పై, గీతం అధ్యాపకులు డాక్టర్ సయంతన్, డాక్టర్ జోంధలే రాహుల్ హిరామాన్ లు 'క్రిటికల్ డిజిటల్ హ్యుమానిటీస్'పై, ఐఐటీ ఇండోర్ ప్రొఫెసర్ నిర్మలా మీనన్ 'బోధన, పద్ధతి' గురించి చర్చించనున్నారు.



తాజా మాజీ కౌన్సిలర్ దంపతులకు ఘన సన్మానం

- కాటా శ్రీనివాస్ గౌడ్ ఆశీస్సులతో ముందుకు నడిచాం
- అభివృద్ధి లక్ష్యంగా పనిచేశాం
- తాజా మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి

నవతెలంగాణ-అమీన్‌పూర్



అమీనుపూర్ మున్సిపాల్టీ పదమూడో వార్డు పరిధిలోని మల్లారెడ్డి నగర్‌కాలనీలో జరిగిన ఆత్మీయ సభలో అమీనుపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ జి.లావణ్య దంపతులను మల్లారెడ్డి నగర్ కాలనీవాసులు ఘనంగా సత్కరించారు. పటాన్‌చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో ఐదేండ్ల తమ పదవీ కాలంలో వార్డులో.. ముఖ్యంగా మల్లారెడ్డి నగర్ కాలనీలో ఎక్కువ పనులు పూర్తి చేసి తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్నారు. అన్ని రోడ్లను సీసీరోడ్లు వేయించడం, డ్రెయినేజీ లైన్స్, మంచి నీటి పైప్స్ వేయించడం, పదిహేను లక్షల రూపాయల సొంత నిధులతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి కాలనీవాసుల అభిమానాన్ని పొందిన తాజా మాజీ కౌన్సిలర్ జి.లావణ్య శశిధర్ రెడ్డి దంపతులు ఎప్పటికీ గుర్తుంటారని కాలనీవాసులు అన్నారు. ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తే రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు సేవ చేయటానికి సంసిద్ధంగా వున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని అసోసియేషన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ర్యాలీలు

13వ రోజు కొనసాగిన నిరసనలు

నవతెలంగాణ-గుమ్మడిదల



డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ గుమ్మడిదల, నల్లవల్లి గ్రామాల్లో జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విశ్వకర్మ సంఘం సభ్యులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మాకొద్దు మాకొద్దు డంపింగ్ యార్డ్ అంటూ నినాదాలు చేస్తూ.. గ్రామాల పురవీధుల నుంచి ర్యాలీ చేపట్టారు. అనంతరం గుమ్మడిదల అంబేద్కర్ చౌరస్తా వద్ద 13వ రోజు నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యులు మాట్లాడుతూ.. ప్యారానగర్‌లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్‌ను నిరాకరిస్తూ గత 13 రోజులు నుంచి మండల వ్యాప్తంగా నిరసనలు, నిరవధిక సమ్మెలు, క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తున్నా. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ ప్రాంత రైతుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. ఇకనైనా రైతుల పక్షాన సమాలోచన చేసి వెంటనే డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరారు.



పెండింగ్ చెక్కుల నిధులు వెంటనే విడుదల చేయాలి

నవతెలంగాణ-వట్‌పల్లి



పెండింగ్ చెక్కుల నిధులు విడుదల చేయకపోవడంతో పంచాయతీల అభివృద్ధిలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు. ఈ మేరకు తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం పిలుపుతో స్థానిక పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవోకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిధుల లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మన్నారు. ప్రతీ సమస్యను కార్యదర్శుల నెత్తుల మీద మోపడంతో పరిష్కరించలేక, అభివృద్ధి పనులు చేపటలేక నానా అవస్థలు పడుతున్నామన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిం చకుండా పనులు చేయాలంటూ కార్యదర్శులపై అధికా రులు ఒత్తిడి తేవడం శోచనీయమన్నారు. ఈనెల ఆఖరి కల్లా పెండింగ్ బిల్లుల చెక్కుల నిధులను విడుదల చేయాలని.. లేని యెడల సంపూర్ణంగా ముక్కుమ్మడిగా విధులను బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన కార్యదర్శులు పుల్లయ్య, శ్రీకాంత్, మల్లేశం, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



నవతెలంగాణ-హత్నూర

ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండల ంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. పట్టభద్రుల, ఉపాధ్యా య ఎమ్మెల్సీ ఎన్నికల కోసం హత్నూర జిల్లా పరిషత్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన 417, 215 పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆఫీసర్లను ఆదేశించారు. తహసీల్దార్ ఆఫీస్‌ను తనిఖీ చేసి అర్జీదారులతో మాట్లాడారు. కుల, ఆదాయ, ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం చేయొద్దని నాయబ్ తహసీల్దార్‌ను ఆదేశించారు. మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని.. అనుమతులు లేకుండా మట్టి ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫర్హీన్ షేక్, నాయబ్ తహసిల్దార్ దావూద్, ఆఫీసర్లు పాల్గొన్నారు.

ప్రజావాణికి 43 దరఖాస్తులు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దరఖాస్తుదారులు 43 దరఖాస్తులను అందజేశారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి అర్జీని పరిశీలించి తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు పూర్తి దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. కాగా రెవెన్యూ శాఖ 15, సర్వే ల్యాండ్ 2, పంచాయతీ అండ్ పీటీ విభాగం 3, పంచాయతీరాజ్ 4, డీఆర్‌డీఓ 1, మున్సిపల్ 2, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 4, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 6, వైద్య అండ్ ఆరోగ్యశాఖ 3, ఎక్సైజ్ శాఖ 1 దరఖాస్తు లు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, డీపీఓ సాయిబాబా, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ భూములను పరిశీలించిన ట్రెయినీ కలెక్టర్

నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలంలోని పర్వతాపూర్‌లో గల ప్రభుత్వ భూములను ట్రెయినీ కలెక్టర్ మనోజ్ సోమవారం పరిశీలించారు. ఆర్డీవో రాంరెడ్డితో కలిసి మొగుడంపల్లి మండలంలో విస్తృత పర్యటన చేశారు. ప్రభుత్వ భూములు ఎన్ని సాగులో ఉన్నాయి అని రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు.



వివాహ వేడుకలో నాగేష్ శెట్కార్

నవతెలంగాణ-మనూర్

మండలంలోని ఎల్గొయి గ్రామానికి చెందిన శంకర్‌రావు కుమారుడి వివాహం సోమవారం జరిగింది. ఆ వేడుకలో మాజీ జిల్లా ప్రణాళిక సభ్యులు నాగేష్ శెట్కార్ పాల్గొని.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు మాజీ సర్పంచ్‌లు వినోద్ కుమార్, పండరి రావు, నాయకులు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తులు నిల్

నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ప్రతీ సోమవారం ప్రజావాణి ఏర్పాటు చేసింది. అయితే మండలంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజావాణికి 11 గంటలైనా పలు శాఖల అధికారులు రాలేదు. ఆర్అండ్‌బి శాఖల అధికారులు గైరాజరయ్యారు. కాగా ప్రజావాణిలో ఎలాంటి ఫిర్యాదులు రాలేదని తహసీల్దార్ భూపాల్ తెలిపారు. ప్రజావాణికి హాజరుకాని ఆర్అండ్‌బి పలు శాఖల అధికారులపై కలెక్టర్‌కు నివేదిక పంపించామన్నారు.



జీవనోపాధి అభివృద్ధికి వికలాంగులకు ఇంటర్వ్యూలు

నవతెలంగాణ-వట్‌పల్లి

స్వయం జీవనోపాధి, అభివృద్ధికి వికలాంగులకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంపీడీవో శశిప్రభ, ఎంపీఓ ఖాజా నజీరుద్దీన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదరం క్యాంపు ద్వారా జారీ చేయబడిన మెడికల్ సర్టిఫికెట్ ఉంటే.. రూ.50వేలను యూనిట్ కాస్ట్ కింద ప్రభుత్వం మం జూరీ చేస్తుందన్నారు. మండలానికి ఒకే ఒక యూనిట్ మాత్రమే రూ.50,000 వరకు ఉంటుందన్నారు.ఇంటర్వ్యులకు హాజరైన వికలాంగుల డాటా జిల్లాకు పంపిస్తామన్నారు. జిల్లా అధికారుల పరిధిలోని యూనిట్‌ల ఎంపిక జరుగుతుందన్నారు.

ఘనంగా హన్మంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మాజీ కౌన్సిలర్, సీనియర్ నేత వి.హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, కార్యకర్తలు పార్టీలకతీతంగా పెద్దఎత్తున బాణసంచా కాలుస్తూ, కేకలు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో పాండు, శ్రీనివాస్ రెడ్డి, జంగారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, ప్రసాద్ పెద్దఎత్తున అభిమానులు పాల్గొన్నారు.



ముమ్మరంగా డిజిటల్ క్రాఫ్ట్ సర్వే

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండల పరిధిలోని చీకుర్తి, మల్గి, రేజింతల్, రాఘవపూర్, హద్నూర్, న్యాల్‌కల్, మెటల్‌కుంట, టేకూర్ ఆయా వ్యవసాయ క్లస్టర్లలో రైతులు సాగు చేస్తున్న పంట పొలాల డిజిటల్ క్రాఫ్ట్ సర్వే సాగు వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ముమ్మరం చేశారు. పట్టా సర్వేనెంబర్, రైతు వివరాలు, శనగ, చెరకు, జొన్న, తదితర పంటల నమోదు ప్రక్రియ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఈఓలు నాగేష్, సాయిలు, మాధవి, సుమలత, రైతులు చీకుర్తి జనార్ధన్‌రెడ్డి ఉన్నారు.



ఆలయానికి డోర్ల వితరణ

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయానికి సంబంధించి రూ.65 వేల విలువగల డోర్లను ఆర్‌సిపురం మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు తెల్లాపురం మల్లారెడ్డి విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, గాండ్ల బ్రహ్మేందర్, మాజీ వార్డ్ సభ్యులు లింగం, మంద రమేష్, బ్రహ్మేందర్‌గౌడ్, నర్సింగరావు, బండి శ్రీకాంత్ గౌడ్, ఏర్పుల భాస్కర్‌లు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పలుచోట్ల మొక్కలు నాటిన నాయకులు
- రోగులకు పండ్ల పంపిణీ.. అన్నదానం



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే భారీ కేక్ కట్ చేసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. క్యాంపు కార్యాలయ ఆవరణలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ రూపురేఖలు మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల తరుపున కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మెన్ బిక్షపతి, మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ళ రాజేందర్, సీనియర్ నాయకులు హక్కీమ్ డీసీసీబీ వైస్ చైర్మన్ ఎట్నం మాణిక్యం, బాలయ్య, శివరాజ్ పాటిల్, నర్సింలు, చింత గోపాల్, మందుల వరలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, విఠల్, మాజీ జడ్పీటీసీ మనో హర్ గౌడ్, డా.శ్రీహరి, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 'పట్నం మాణిక్యం ఫౌండేషన్' ఆధ్వర్యంలో పట్నం రవితేజ, బీఆర్ఎస్ యువ నాయకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. పట్నం రవితేజ మాట్లాడుతూ.. కేసీఆర్ ఇలాంటి పుట్టినరోజులు ఇంకా ఎన్నో జరుపుకోవాలని కోరుకుంటూ అలాగే రాబోయే కాలంలో మళ్ళీ సీఎం అయి సుభిక్షంగా పరిపాలించాలని ఆకాంక్షించారు.

జోగిపేట : స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్జ న్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ పథకాలను తుంగలో తొక్కి, కాంగ్రెస్ పథకాలను కూడా అమలులో విఫలమైందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర పథకాలు ప్రారంభించాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పాదయాత్ర చేపడతానని ప్రకటించగానే ఇరిగేషన్ అధికారులు వెంటనే పనులు ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రజల పక్షాన బీఆర్ఎస్ కార్యకర్తలు నిలబడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాబోవు మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటినుంచే ప్రజల్లోకి వెళ్లాలని పిలుపనిచ్చారు. అనంతరం కేక్ కట్ చేసి పలువురికి తినిపించారు. పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి.జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బాలయ్య, రామాగౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పి.నారాయణ, డిబి. నాగభూషణం, అందోలు, పుల్కల్, చౌట కూర్, మునిపల్లి మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, ముద్దాయిపేట విజయ్‌కుమార్, శివకుమార్, శశికుమార్, పట్టణ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా అందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట గ్రామంలో సోమవారం రాత్రి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రాజన్న, గ్రామ అధ్యక్షుడు వెంకట రెడ్డి, మాజీ సర్పంచ్ రవిశంకర్, మాజీ సర్పంచ్ బీరప్ప, రవీందర్ రెడ్డి, రమేష్, సత్యనారాయణ, శంకర్ గౌడ్... రాజన్న యువసేన సభ్యులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కేసీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మెన్ విజయ్‌కుమార్, జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండలాధ్యక్షులు వెంకటేశం, కోహిర్ మండలాధ్య క్షులు నర్సింలు, మొగుడంపల్లి మండలాధ్యక్షులు సంజీవ్‌రెడ్డి,న్యాల్కల్ మండల మాజీ జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, పాక్స్ చైర్మెన్ మచ్చెందర్, సీనియర్ నాయకులు రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ మండలం అల్గోల్ గ్రామంలో కేసీఆర్ సైన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, మస్చెందర్, చంద్రకాంత్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. బాణాసంచా కాల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా వై.నరోత్తం మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ సంవత్సర పాలన పట్ల ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు. తన ప్రాణాలను సైతం అడ్డంపెట్టి తెలంగాణ సాధించిన నేత కేసీఆర్ అని.. ప్రజా సంక్షేమ పథకాలతో ప్రజా క్షేమం కోరిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనిల్,క్రిష్ణ, బింరావ్, టి.నర్సింలు, గులాం, ముల్తానీ, బి.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ దత్తక్షేత్రంలో జహీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ సుభద్రమ్మ ట్రస్ట్ అధ్యక్షులు నామ స్రవంతి రవికిరణ్ ఆధ్వర్యంలో కేసీఆర్ గోత్రనామాలతో జ్యోతిర్లింగాలకు, దత్తాత్రేయ స్వామికి, రేణుక మాతకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ 1008 అవధూత గిరి మహారాజ్, మహామండలేశ్వర్ సిద్దేశ్వరా నందగిరి మహారాజ్‌లకు వస్త్రాలు సమర్పించి సన్మానించారు. 100 మంది వైదిక పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని పీఠాధిపతులు వైదిక పాఠశాల విద్యార్థులు, ఆశీర్వదించారు.

సదాశివపేట : బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సదాశివపేట పట్టణంలో పార్టీ మండలాధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ సాధించడంతో పాటు తెలంగాణ రూపురేఖలను మార్చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. తెలంగాణకు మార్గదర్శి, జాతిపిత కేసీఆర్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, బోయిని శ్రీనివాస్, కుమార్,రాములు,అశోక్,మాజి ఎంపీటీసీలు సునీత సుధాకర్, అల్లం లలిత, మాధవరెడ్డి, సంతోష్ గౌడ్, అహ్మద్,నాయకులు సలావుద్దీన్, చోటు,కృష్ణ, కుమార్, నరేష్ గౌడ్, నాగేష్, అక్షయ్, యాదగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఐడీఏబొల్లారం : బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గల డిజైర్ సొసైటీలో బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ జడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా డిజైర్ సొసైటీలోని అనాథ పిల్లలతో కేక్ కట్ చేసి, అనంతరం వారికి పండ్లలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వేణుపాల్ రెడ్డి, సాయి కిరణ్‌రెడ్డి, బాచుపల్లి జైపాల్‌రెడ్డి, వి.బీరప్ప యాదవ్, ఎం.సతీష్ ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ రత్నం, విజయ్‌రెడ్డి, సాయిరెడ్డి, జనార్ధన్‌రావు, సింహాచలం, పాల్గుణరావు,పుండరీకం,పఠాన్ రియాజ్ అలీఖాన్,సింహచలం, పాపి తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : కేసీఆర్ జన్మదినం సందర్భంగా మల్గి మల్ల న్న ఆలయ ఆవరణలో అభిమానులు, బీఆర్ఎస్ యువ నాయకులు మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో మల్గి తాజా మాజీ సర్పంచ్ జె.మారుతి, మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, సిద్దారెడ్డి , యువ నాయకులు మారుతి, మహేష్, వెంకట్, పాండురంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు ..

పటాన్‌చెరు : మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా హరితసేన ఇంచార్జ్ కార్తిక్ ఆధ్వర్యంలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని కేక్‌కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటం కీలక పరిణామం అని, ఆయన మానసపుత్రిక అయిన హరితహారం ద్వారా రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా తీర్చిదిద్దారని కొనియాడారు. గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగా, మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నికైతేనే రాష్ట్రానికి శ్రీరామరక్ష లభిస్తుందని అభిప్రాయపడ్డారు. అంతేకాక, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ త్యాగాలను గుర్తుచేసుకుంటూ, ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కృషి డిఫెన్స్ కాలనీ అధ్యక్షులు అమరేందర్, జనార్దన్, అమరేందర్ రెడ్డి, కాలనీ వాసులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ మధు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అశోక్ గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ బుద్దిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గురుకుల పాఠశాలలో మొక్కలు నాటడం, ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం లాంటి కార్యక్రమాలతో జన్మదిన వేడుకలను జరిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంకటేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ కాంతిరెడ్డి గారి శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి మంద రమేష్, బ్రహ్మేంద్ర గౌడ్ నిఖిల్ మోహన్ గోపి గౌడ్, బండి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

























అక్రమ నిర్మాణాలు నేలమట్టం

- నోటీసులిచ్చినా స్పందించలే.. అందుకే కూల్చేశాం
- అమీన్‌పూర్ టౌన్ ప్లానింగ్ అధికారి పవన్

నవతెలంగాణ-అమీన్‌పూర్

మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది సోమవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ మాట్లాడుతూ.. ఇటీవల మున్సిపాల్టీల్లో విలీనం అయిన గ్రామాల్లో జీ ప్లస్ 2 భవనాలకు అనుమతులు తీసుకుని జీ ప్లస్ 5 బిల్డింగులు నిర్మిస్తున్నారన్నారు. గతంలో గ్రామపంచాయతీ అనుమతులు తీసుకున్నా సరే.. మున్సిపాలిటీ పర్మిషన్ తీసుకుని ఆ నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని స్పష్టం చేశారు. గతంలో గ్రామపంచాయతీ అనుమతులు ఉన్నా.. మున్సిపల్ అనుమతులతోనే నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. నిజానికి మున్సిపాల్టీ విలీన గ్రామాల్లో పెద్దఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని.. ఈ క్రమంలోనే టౌన్ ప్లానింగ్ అధికారి పవన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి సోమవారం కిష్టారెడ్డిపేటలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ముందస్తుగా నోటీసులు ఇచ్చినా.. స్పందించకపోవడంతోనే కూల్చివేశామని పవన్ క్లారిటీ ఇచ్చారు. ఇకపైనా నిర్మాణాలు చేపట్టే వారు మున్సిపల్ అనుమతులు తీసుకోవాలని సూచించారు. లేనిపక్షంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చారించారు. ఇప్పుడు చేత కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



చెత్త వేరు చేసి ఇవ్వకుంటే చర్యలు తప్పవు



నవతెలంగాణ-జహీరాబాద్

తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి ఇవ్వకుంటే వ్యాపార సముదా యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో పట్టణంలోని వివిధ వ్యాపార సముదాయాల నిర్వాహకులతో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. తప్పకుండా తడి, పొడి చెత్త వేరు చేసి మూడ్రోజుల్లో మున్సిపల్ వాహనానికి ఇవ్వాలని ఆదేశించారు. లేని యెడల రూ.500 వరకు జరిమానా విధిస్తామన్నారు. మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాలతో 120 మైక్రాన్స్ వరకు ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉన్నందున ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి.. అన్ని సమూ హాలల్లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించేలా చర్యలు తీసుకుంటామ న్నారు. మున్సిపల్ అధికారులు రైడ్స్ నిర్వహించి నిషేధిత ప్లాస్టిక్ దొరికితే రూ.10,000 వరకు జరిమానా విధిస్తారన్నారు. అంతేకా కుండా దొరికిన ప్లాస్టిక్‌ను సీజ్ చేసి.. వ్యాపార లైసెన్స్‌ను రద్దు చేస్తామన్నారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వ్యాపారవేత్తలందరూ ట్రేడింగ్ లైసెన్సును తీసుకోవాలన్నారు. తీసుకున్న వారు రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సంధ్యారాణి, రాజ్‌మార్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 20న ఉచిత మెగా వైద్య శిబిరం



నవతెలంగాణ-జహీరాబాద్

ఈనెల 20వ తేదీన పట్టణంలోని (ఫ్రెండ్స్) కల్యాణ మండపంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్టు నీలం వైద్యశాల డాక్టర్ మొహమ్మద్ నవాజ్ అలీ తెలిపారు. ఈ మేరకు సోమవారం (ఫ్రెండ్స్) కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మెగా వైద్య శిబిరంలో వివిధ రంగాల్లో నిపుణులు అయిన 12 మంది వైద్యులు ఉచితంగా సేవలు అందిస్తారన్నారు. జహీరాబాద్ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్యశాలను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. గత రెండేండ్లుగా తమ వైద్యశాలలో ఇప్పటికీ రెండు వందల మైనర్, 200 మేజర్ శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్టు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో క్యాన్సర్ వైద్య నిపుణులు రాజేందర్ బైశెట్టి, కార్డేలోజీ వైద్య నిపుణులు రాజశేఖర్ వర్మ, జనరల్ సర్జన్ వైపని కౌశిక్, ఫిజీషియన్ రంజిత్, డాక్టర్ నాగజ్యోతి , రేడియాలజిస్ట్ తంబళ్ల స్టెప్పి, మహిళ వైద్యనిపుణురాలు డాక్టర్ ఎన్ గౌతమి, ఆఫియా తంజీమ్, కౌశిక్‌లతో కూడిన బృందం వివిధ వైద్య పరీక్షలు ఉచితంగా అందిస్తారన్నారు. ఈ శిబిరంలో బీపీ షుగర్ పరీక్షలతో పాటు క్యాన్సర్ సంబ ంధిత స్కానింగ్లు, గుండె వైద్యానికి సంబంధించి ఈసీజీ, టుడి ఈకో లాంటి పరీక్షలు కూడా ఉచితంగానే నిర్వహిస్తా రన్నా రు. పరీక్షల అనంతరం రోగులకు కావాల్సిన మందు లను కూడా ఉచితంగానే అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ రాజేందర్ బైశెట్టి సామాజిక కార్యకర్త మహ మ్మద్ ఇమ్రాన్, మహమ్మద్ సాబీర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించండి సారూ..

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడకు వెళ్లేదారిలో నిత్యం చెత్త దర్శనమిస్తోంది. జెన్‌సిస్ స్కూల్, సాయి హై స్కూల్ ప్రభుత్వ పాఠశాల, శివాలయం మధ్యలో ఉండే ప్రాంతంలో చెత్త పెద్దఎత్తున పోగవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. అటుగా వెళ్లాలంటేనే ముక్కుపూటాలు అదిరిపోతున్నాయి. నిత్యం భక్తులు శివాలయానికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా జెన్‌సిస్ స్కూల్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విద్యార్థులు అటుగా వెళ్లేందుకు ఊపిరి సలపడం లేదు. జెన్‌సిస్ స్కూల్ ప్రాంగణంలోనే చెత్త పోగవుతుండడం.. అక్కడికి పశువులు, పెద్దఎత్తున వచ్చి చెత్తలోని వ్యర్థాలను తినేందుకు ఎగబడుతుండడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారిపోతుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి.. అక్కడ చెత్త పోగవ్వకుండా శాశ్వత పరిష్కారం చూపాలని పలువురు కాలనీవాసులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఆరోగ్యాన్ని కాపాడుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు

జిల్లా వైద్యాధికారి శ్రీరామ్

నవతెలంగాణ-చేగుంట



నేటి ఉరుకుల పరుగుల రోజులలో కనీస సమయం లేకుండా ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడం సరికాదని, ఆరోగ్యం బాగుంటే ప్రపంచాన్ని జయించవచ్చని మెదక్ జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ పేర్కొన్నారు. చేగుంట మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ వంద రోజుల ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్య అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మొబైల్ ఎక్స్రే కార్యక్రమాన్ని నిర్వహించారు. చాలామంది పేషెంట్లకు టీబి నిర్ధారణకు ఎక్స్రేలు తీయడం, చేగుంట ,నార్సింగ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల వారికి 170 మందికి చాతి ఎక్స్రేలు తీయడం, ఇందులో టీబి నిర్ధారణ అయినటువంటి వారిని గుర్తించి పూర్తి చికిత్స అందిస్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకొవలన్నారు. టీబి ప్రోగ్రాం అధికారి డాక్టర్ నవీన్, చేగుంట ,నర్సింగ్ మండలాల సిబ్బంది, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించిన సంధ్యారాణి

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేపడుతున్న లిడిజిటల్ క్రాప్ సర్వేను సోమవారం సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యా రాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నర్సాపూర్ మండల టార్గెట్ 9572 ఎకరాలకుగాను 3683 ఎకరాలు పంట నమోదు చేయడం జరిగిందని అన్నారు. నర్సాపూర్ డివిజన్ పరిధిలోని మనోహరాబాద్, శివంపేట, తూప్రాన్ నర్సాపూర్ మండలాల టార్గెట్ 25618 ఎకరాలకుగాను 6947 ఎకరాలు డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంట నమోదు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల వ్యవసాయ అధికారి దీపిక, విస్తరణ అధికారిణి చంద్రవేణి, రైతులు పాల్గొన్నారు...

విద్యావంతుడైన నరేందర్ రెడ్డిని గెలిపించాలి

కాంగ్రెస్ నాయకులు

నవ తెలంగాణ నర్సాపూర్



కాంగ్రెస్ పార్టీ బలపరిచిన విద్యావంతుడైన పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని పట్టభద్రులు ఓటు వేసి గెలిపించాలని, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సువాసిని రెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు, సోమవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారినిద్దేశించి మాట్లాడుతూ విద్యావంతుడైన నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిందన్నారు. విద్యావంతులైన పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలన్నారు. బిజెపి తరఫున పోటీ చేస్తున్న వ్యక్తి వ్యాపార మేనూంత్రంంంయింత అని ఆయన ఎప్పుడు ఏ పార్టీ మారుతాడో అతడికే తెలియదని అన్నారు. అటువంటి వ్యక్తికి పట్ట భద్రులు ఓటు వేసి మోసపోవద్దని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 52, వేల మందికి ఉద్యోగాలు కల్పించడం కాకుండా మరో 72, వేల మందికి ప్రమోషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఒక బూత్ 25 మంది పట్టభద్రులకు ఒక ఇన్చార్జిని నియమించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ ,బిజెపి పార్టీలు కుమ్మక్కయ్యాయని ఆ పార్టీలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, కృష్ణ, మణిదీప్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు

అనారోగ్యంతో వెంకటాపూర్ మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-టేక్మాల్



అనారోగ్యంతో వెంకటాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ నీరుడి బాలకృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన మృతితో స్వగ్రామమైన మండల పరిధిలోని చల్లపల్లి గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. యువ నాయకుడు అందరితో కలుపుగోలుగా ఉండు పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపట్టి తనకంటూ మండలంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బాలకృష్ణ లేరనే విషయం ఆయా పార్టీల నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మండల పరిధిలోని ప్రజలు నాయకులు తండోపతండాలుగా ఆయన పార్టీ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

.....

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-టేక్మాల్

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన టేక్మాల్ మండల పరిధిలోని పంతుల చెరువు వద్ద చోటు చసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. మండల పరిధిలోని దన్నారం గ్రామానికి చెందిన. అంబయ్య (48) టేక్మాల్ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలలో వంట మనిషిగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు లాగే ఆదివారం కూడా విధులు నిర్వహించి ఇంటికి వెళ్లే క్రమంలో, పంతులు చెరువు వద్ద అనుమానస్పద స్థితిలో మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. టేక్మాల్ ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసుకొన, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు శవాన్ని అప్పగించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు,

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

బైకును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

నవతెలంగాణ-కొల్చారం



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కొల్చారం మండల పరిధిలోని మెదక్- హైదరాబాద్ జాతీయ రహదారి కొల్చారం లోతు వాగు వద్ద సోమవారం జరిగింది. కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపిన వివరాల ప్రకారం.. కౌడిపల్లి మండలం కన్నారం గ్రామానికి చెందిన అగు బసవన్న గారి రాజేందర్ (26) అవసర నిమిత్తం కోసం తన ద్విచక్ర వాహనంపై మెదక్ వెళ్లి తిరుగు ప్రయాణం కాగా, కొల్చారం శివారులో గల లోతు వాగు వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి బలంగా ఢీ కొట్టింది. దీంతో రాజేందర్ తీవ్ర రక్తప్రసవమై అక్కడికక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతుని మేనమామ ఆకుపడాల సిద్ధిరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.


శ్రీధర్ గుప్తా ఔదార్యం కళాశాల మైదానంలో లైట్ల ఏర్పాటు

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పైడి శ్రీధర్ గుప్తా ఔదార్యంతో నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో లైట్లను ఏర్పాటు చేయించారు. నర్సాపూర్ పట్టణంలోని పలువురు సాయంత్రం ఈ కళాశాల మైదానంలో వాకింగ్ చేస్తూ ఉంటారు. ఈ మేరకు సాయంత్రం వాకింగ్ చేసే వారికి చీకటి కావడంతో అనేక ఇబ్బందులు ఏర్పడుతున్నందున ఇది గమనించిన పైడి శ్రీధర్ గుప్తా వారి సౌకర్యార్థం లైట్లను వీరాళంగా ఇచ్చి ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో సాయంత్రం వాకింగ్ చేసే వాకర్లకు వెలుగులో నింపగా వారికి ఎంతో ఉపయోగకంగా మారిందని పలువురు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా లైట్లను అందించిన శ్రీధర్ గుప్తాకు సాయంత్రం వాకింగ్ చేసే వాకర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ హనుమంతు రమణారావు, మాజీ కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, గోడ రాజేందర్, పంబల బిక్షపతి, పంబల రామచంర్, దావూద్,కొత్త శ్రీనివాస్ గుప్తా, ఆంజనేయులు గౌడ్, నాగరాజు గౌడ్, జ్ఞానేశ్వర్ గుప్తా, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి ఎడ్లబండ్లు



నవతెలంగాణ-నిజాంపేట : బోనాల కొండాపూర్‌లో జరిగే లక్ష్మీనరసింహస్వామి జాతరకు మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామం నుంచి ఎడ్లబండ్లు ఊరేగింపుగా బయలుదేరి వెళ్లాయి. గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము మాఘమాసం నెలలో వచ్చే లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణానికి ఎడ్లబండ్లతో బైండ్ల వారి ఆటపాటలతో డప్పు సప్పులతో భారీ ర్యాలీగా బయలుదేరి వెళుతాయన్నారు. అనేకమంది ప్రజాప్రతినిధులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారన్నారు. కే వెంకటాపూర్ గ్రామస్తులకు అతి ప్రధానమైన పండుగని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు అనిల్ కుమార్, ముత్యాల సత్యనారాయణ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు దయాకర్, మాజీ ఎంపీటీసీ సిద్ధ రాములు, పిఎసిఎస్ డైరెక్టర్ మహిపాల్, మధుసూదన్ రెడ్డి, ధర్మారెడ్డి, కాసా రాజు, పెంటయ్య, గంగయ్య, భాస్కర్ గౌడ్, అక్కల దుబ్బరాజు, అక్కల రాజు, జనగామ రాజేందర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

20న చలో విద్యుత్ సౌధను జయప్రదం చేయాలి

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలి

టీవీ ఏసి జెఏసి మెదక్ జిల్లా చైర్మన్ బి ఎన్ స్వామి

నవతెలంగాణ-మనోహరాబాద్.

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులందరినీ కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20 న చేపట్టిన చలో విద్యుత్ సౌదాను జయప్రదం చేయాలని టీవీఎస్ జేఏసీ జిల్లా చైర్మన్ బి ఎన్ స్వామి పేర్కొన్నారు. సోమవారం మనోహర్‌బాద్ 132 /33 కెవి సబ్ స్టేషన్లలో చలో విద్యుత్ సౌదా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీరు, జేఎల్ఎం, జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్నెట్ పోస్టులను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించామని గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో కార్మికులకు కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి రాగానే సమస్య పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి, అనేక దఫాలుగా మేనేజ్మెంట్ దృష్టికి కూడా మన సమస్యను తీసుకెళ్లడం జరిగిందన్నారు. 20 వేలమంది ఆర్టిజన్ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20వ తేదిన విద్యుత్ సౌదా వద్ద సీఎండికి సామూహిక మెమోరాండం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అయినా కూడా ఈ సమస్యను పరిష్కరించకుంటే ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే



భవిష్యత్తులో జరిగే పరిణామాలకు ప్రభుత్వం మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు రాము మన్సూర్ జుబేర్ ఐలయ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డంపు యూర్డు నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలి

- సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఏఓకు వినతి

నవతెలంగాణ-మెదక్

దంపు యార్డ్ నిర్మాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ఏవో యూసెఫ్‌కు సోమవారంవినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి కడారి నర్సమ్మ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా పరిధిలోని ప్యారా నగర్ శివారులో డంపు యార్డ్ ను ప్రభుత్వం నిర్మిస్తున్నారన్నారు. ఈ డంపు యార్డులోకి హైదరాబాద్ పట్టణంలోని వ్యర్థాలు కూడా వస్తాయన్నారు. ఈ వ్యర్థాల వలన మెదక్ జిల్లాలోని నర్సాపూర్ మండలంలో పర్యావరణం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆరోపించారు. ఈ వ్యర్థాల ద్రవం నర్సాపూర్ అటవీ ప్రాంతంలోని పంది వాగు ద్వారా నర్సాపూర్ రాయరావు చెరువులోకి వస్తుందన్నారు. ఈ చెరువు నిండడానికి దానికి ప్రధాన వనరు పంది వాగు ప్రవాహమన్నారు. ఈ వ్యర్థాల కాలుష్యం నర్సాపూర్ చెరువులోకి వస్తే ఆ చెరువు అలలు పారడం ద్వారా నర్సాపూర్ మండలంలోని ఆవంచా రామచంద్రపూర్ చెరువులు గొలుసుకట్టు పద్ధతిలో నిండుతాయని వాపోయారు. చెరువుల ద్వారా వ్యవసాయ పొలాలు కలుషితమవుతాయన్నారు. దీంతో అర్బన్ పార్క్ కూడా కాలుష్యం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. డంపు యార్డు నిర్మాణాన్ని సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల మండల ప్రజలు డంపు యార్డ్ ను వ్యతిరేకిస్తున్నారన్నారు.



ఇప్పటికే ఎయిర్ పోర్ట్ అకాడమీ వారు కూడా అభ్యంతరం వ్యక్తం చేయడం జరిగిందన్నారు. నర్సాపూర్ పట్టణంలో కూడా అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసనలు జరుగుతున్నాయన్నారు. ఈ డంప్ యార్డు నిర్మాణం ద్వారా మెదక్, సంగారెడ్డి రెండు జిల్లాలకు నష్టం ఉన్నందున ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని, డంప్ యార్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున అందోళనలు కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మద్యానికి డబ్బులివ్వలేదని భార్యను కర్రతో కొట్టి చంపిన భర్త



నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పోతురాజు పల్లి లో మద్యం త్రాగడానికి డబ్బులు ఇవ్వలేదని భార్య శివాకాలి ని భర్త అశోక్ కర్రతో కొట్టి చంపాడని సీఐ రంగకృష్ణ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ కు చెందిన ఆదివాసి అశోక్, అతని భార్య శివకాలి దంపతులు మూడు నెలల క్రితం పోతరాజు పల్లి లోని ఒక పాత ఇల్లును కిరాయికి తీసుకొని నివాసం ఉంటున్నారన్నారు. భార్యభర్తలిద్దరూ కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. దీంతో వచ్చిన డబ్బులు భార్య భర్తలిద్దరూ ఎవరివి వారి దగ్గరనే పెట్టుకునేవారు. అందువలన డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య ఎప్పుడూ గొడవలు జరిగేవి. ఆదివారం రాత్రి అశోక్ తన భార్య శివకాలి కూలీ డబ్బులు ఇవ్వాలని, మద్యం తాగడానికి డబ్బులు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించాడు. ఆమె నిరాకరించడంతో భార్యాభర్తల మధ్య గొడవ జరిగినట్లు తెలిపారు. భార్య శివకాలి చేతులు, కాళ్లపై తీవ్ర రక్తస్రావంతో గాయాలతో చనిపోయి ఉన్నది. ఆమె పక్కన రక్తపు మరకలతో ఉన్న ఒక కర్ర ఉన్నట్లు గుర్తించారు. ఇది గమనించిన చుట్టుపక్కల పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్న అనంతరం పంచనామా నిర్వహించి అశోక్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. ఇంటి యాజమాని సాద ప్రవీణ్ ఇచ్చిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తామని ఎస్సై జి.శివానందం తెలిపారు.

రాదనుకున్న తెలంగాణను సాధించిన ఘనుడు కేసీఆర్

మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్





నవతెలంగాణ-మనోహరాబాద్

సాధ్యంకాదనుకున్న తెలంగాణను సాధించిన మహానేత కేసీఆర్ అని 10 సంవత్సరాలు జనరంజకంగా పాలించి అనేక సంక్షమ పథకాలతో ఆదుకున్న మహానాయకుడు కేసీఆర్ ఒక్కడేనని మెదక్ మాజీ జడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బారీ కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. అనంతరం జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ కలలు కన్న హరిత తెలంగాణగా మార్చేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. కేసీఆర్ 10 సంవత్సరాలు జనరంజకంగా పాలించి ప్రతి ఒక్కరిని అభివృద్ధి చేశారని అలాగే రైతులకు ఎక్కడాలేని విదంగా అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి ఆదుకున్నారన్నారు. రైతు భీమా, రైతు బందుతో ప్రతి రైతును ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి పొట్టొల్ల లతవెంకట్‌గౌడ్, గౌతోజిగూడ మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, నాయకులు పంజా భిక్షపతి, ఆంజనేయులు, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పంచమి రేణుకుమార్,. బండారు భిక్షపతి, సాయిరాంగౌడ్, రతన్‌లాల్, మహిపాలొడ్డి, రవియాదవ్, శైలెందర్, మహబూబ్‌రెడ్డిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళ్లాకల్‌లో ..

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మనోహరాబాద్ మాజీ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బంగారమ్మ దేవాలయంలో కార్యకర్తలు నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బారీ కేకును కట్‌చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంను సాధించి 10 సంవత్సరాలు పాలలించి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించి ఆదుకున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్, గౌతోజిగూడ మాజీ సర్పంచ్ బొడ్డు వెంకటేశ్వర్లు, పర్కిబండ మాజీ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు ఉదయ్‌రంజన్‌గౌడ్, పంజా భిక్షపతి, చింతల ఆనంద్, పంచమి రేణుకుమార్, మంచ శ్రీరాంలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

యావాపూర్‌లో పాల్గొన్న పార్టీ మండల అధ్యక్షులు బాబుల్ రెడ్డి



నవతెలంగాణ-తూప్రాన్ : తూప్రాన్ మండలంలోని యావపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, కేసీఆర్ చిత్రపటానికి



పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి,గ్రామ పార్టీ బిఆర్ఎస్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ కేంద్రంలో ..

తూప్రాన్ పట్టణ కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ బూరుగుపల్లి ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ కారణజన్ముడని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, తూప్రాన్ మున్సిపల్ మాజీ చైర్మన్ పొంది రవీందర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు సతీష్ చారి, ఉద్యమ నాయకులు మన్నె శ్రీనివాస్, మాజీ సర్పంచులు పట్లోరి రాజిరెడ్డి, రమేష్, లంబ రమేష్, మాజీ కౌన్సిలర్లు బొంది వెంకట్ గౌడ్, సత్య లింగం, దుర్గారెడ్డి, సీనియర్ నాయకులు శ్యామల అశోక్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-చేగుంట : మిషన్ భగీరథ నీటి సరఫరాలో 18వ తేదీ వరకు అంతరాయం కలుగుతుందని, మిషన్ భగీరథ ఈఈ శ్రీనివాస్ తెలిపారు. గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గం, చేగుంట మండలంలోని అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా అంతరాయం ఏర్పడుతున్నందువల్ల 17వ తేదీన సరఫరా చేసిన నీటిని ప్రజలు పొదుపుగా వాడుకోవాలని, మిషన్ భగీరథ ప్రధాన పైప్లైన్ కు మరమ్మతులు చేసి ఫిబ్రవరి 18న సాయంత్రం వరకు మరమ్మత్తులు పూర్తి చేసి నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



















నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. అనంతరం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మన్సూర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్, నాయకులు సత్యం గౌడ్, సూరారం తంబళ్ల బిక్షపతి, బాల్ రెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఎస్బిఐ బ్యాంక్ వద్ద నిర్వహించిన జన్మదిన కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ చిందం సబితా రవీందర్, తాజా మాజీ వైస్ ఎంపీపీ సుజాతా శంకర్, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, పార్టీ నాయకులు, కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు. . అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

నవతెలంగాణ-టేక్మాల్

మాజీ సీఎం జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన టేక్మాల్‌లో ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడిన మహా నాయకుడిని గుర్తు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో టెక్ మాల్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, సిద్ధన్న భాస్కర్, మల్లేశం, బసంతారావు, సలీం, చింత రవి, సలావుద్దీన్, మాణిక్యం, సాయిబాబా, బాలు, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు

నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణ కేంద్రం మెదక్ రోడ్ గాంధీ చౌరస్తా వద్ద మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టపాసులు కాల్చి, కేకులు కట్ చేసి, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేటు హాస్పిటల్లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, నాయకులు కుర లక్ష్మీనారాయణ, సోమ సత్యనారాయణ, అలీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కౌడిపల్లి

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలో సోమవారం ఘనంగా నిర్వమించారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామ గౌడ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి మండల కేంద్రంలోని స్థానిక సిఎస్ సి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్ల పంపిణీ చేశారు. అనంతరం గర్భిణి స్త్రీలకు బ్రెడ్లు, పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రామ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరంపైగా అయినా ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్, మాజీ వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా, మాజీ జెడ్పిటిసి కవిత అమర్ సింగ్, మాజీ సర్పంచులు అల్మాయపేట ఎల్లం, బాన్సువాడ మహిపాల్ రెడ్డి, నాయి కోటి శ్యాంసుందర్రావు, కాంతారావు, సాయ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మెదక్

బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం జన్మదిన వేడుకలు సోమవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికొకరు తినిపించుకున్నారు. కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, విశ్వం,పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-శివ్వంపేట :

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన శివ్వంపేటలో పార్టీ మండల అధ్యక్షులు రమణ గౌడ్ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించగా ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి హాజరై మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం కెసిఆర్ బర్త్ డే కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్రాగౌడ్,జడ్పీ కో ఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -వెల్దుర్తి

తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను ఉమ్మడి మా సాయి పెట్ వెల్దుర్తి మండలాల్లో బస్టాండ్ ఆవరణలో సోమవారం కేసీఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి మండలాల నాయకులు బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భూపాల్ రెడ్డి మధుసూదన్ రెడ్డిల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం 14 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం చేసి సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మాజీ మార్కెటింగ్ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్, తోట నరసింహులు, పడిగే నరసింహులు, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మన తెలుగు దినపత్రిక
సిద్దిపేట
4
మంగళవారం | 18 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

గ్రామ సెక్రెటరీ మంజులరెడ్డిని సస్పెండ్ చేయాలి

- దళిత ఆడపడుచులను కించపరుస్తూ దుర్భాషలు
- అడిషనల్ కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు

నవతెలంగాణ-ములుగు



గత నెల సిద్దిపేట్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం ములుగు మండల పరిధిలోని వాగులోతి గ్రామ సెక్రెటరీ మంజులరెడ్డి దళిత మహిళల పట్ల దుర్భాషలాడినందుకుగాను గ్రామపంచాయతీ సెక్రెటరీని విధుల నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని సోమవారం సిద్దిపేట్ అడిషనల్ కలెక్టర్‌కి ఎమ్మార్పీఎస్ సిద్దిపేట జిల్లా, ఎంఎస్పీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెర్క పరుశురాములు, జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి ఎమ్మార్పీఎస్ ఉబ్బెని ఆంజనేయులు జగదేవ్పూర్, ములుగు,వర్గల్, మండలాల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు ,ఆదాస్ మహేష్ ,హౌస్లపల్లి నవీన్‌లు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కళాశాలలను కాపాడుటయే అధ్యాపకుల ప్రథమ కర్తవ్యం

- ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ-చేర్యాల



ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కాపాడుకోవడమే అధ్యాపకుల ప్రథమ కర్తవ్యమని ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య అన్నారు. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం హైదరాబాద్‌లో ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు మార్చిలో జరిగే వార్షిక పరీక్షల్లో విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు. చదువులో తక్కువ సామర్థ్యం కనబరిచిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బరిగల నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంటి రవి, ఉపాధ్యక్షులు హర్షం జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట



33వ వార్డులో కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా వార్డు నాయకులు అబ్దుల్ మొయిజ్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా మునిసిపల్ మాజీ చైర్మెన్ రాజనర్సు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ పాల సాయిరాము, సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులు బాగా చదివి, 10వ తరగతిలో 10 జీపీఎ పాయింట్లు సాధించాలని, జిల్లాకు, మీరు చదువుతున్న స్కూలుకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్స్ అందించిన మొయిజ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, మంకాల నవీన్ కుమార్, శ్రీకాంత్, మేరా సత్తయ్య, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితను కలసిన చిన్నారి వర్షిణి

నవతెలంగాణ-మర్కుక్



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మండల పరిధిలోని చేబర్తి గ్రామానికి చెందిన ఎస్.వర్షిణి సోమవారం మర్యాద పూర్వకంగా కలిసింది. కేసీఆర్ జన్మదినం సందర్భంగా కేసీఆర్ సీఎంగా పది ఏండ్లల్లో చేసిన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన తేది సంవత్సరం దారళంగా చదివి వినిపించింది. ఎర్రవల్లిలో యాగం అనంతరం చిన్నారి వర్షిణితో కలసి బోజనం చేసింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు సురేష్, తదితరులున్నారు.

ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

- డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



మండల పరిధిలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం జిల్లా విద్యాధికారి(డీఈఓ) శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలపైన అన్ని అంశాలలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సలహాలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో వెంకటేష్, రామకృష్ణ రెడ్డి, తదితరులున్నారు.

తండ్రి కొడుకులు మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-దౌల్తాబాద్



రోడ్డు ప్రమాదంలో ఇటీవల ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకులు మృతిచెందగా వారి కుటుంబానికి తిరుమలాపూర్ సేవా సమితి సభ్యులు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని తిరుమలాపూర్ సేవాసమితి సభ్యులు అన్నారు. సోమవారం గ్రామంలో బాధిత కుటుంబానికి రూ.23 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన చిట్యాల వేణు, చిట్యాల శివ తండ్రి కొడుకులు కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుమలపూర్ సేవ సమితి సభ్యులు సత్తయ్య, ఎల్లం, సురేష్, రవి, యాదయ్య, మాధవరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు

గజ్వేల్ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

- డాక్టర్ నిఖత్ అంజుమ్

నవతెలంగాణ- గజ్వేల్

స్థానిక గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటోనామస్)లో ఈనెల 19న (బుధవారం) జాబ్ మేళాని నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిఖత్ అంజుమ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాద్‌కి చెందిన యాక్సిస్ బ్యాంక్‌లో ఉద్యోగాలకి ఏదైనా డిగ్రీ 50శాతం మార్కులతో ఉత్తీర్ణులై, 30 ఏండ్లలోపు వయసు ఉన్న అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని ఆమె తెలిపారు. ఇందులో ఎంపికైన వారికి నెలకి రూ.18వేల పైగా జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డులతో ఈ నెల 19న ఉదయం 10 గంటలకు కళాశాలలో హాజరు కావలని సూచించారు. పూర్తి వివరాలకు కళాశాల టీఎస్కేసి మెంటర్ జబ్బర్‌ని 9396421849 నెంబర్‌లో సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

వినూత్న పద్ధతుల్లో బోధన సాగించాలి



నవతెలంగాణ-కొండపాక

ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు వినూత్నమైన పద్ధతుల్లో బోధన సాగితే వారిలోని సృజనాత్మకత బయట పడుతుందని కుకునూరుపల్లి మండల ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. బయాలజికల్ సైన్స్ సబ్జెక్టుపై సోమవారం కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పీ) పని విధానంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు బయాలజికల్ సైన్స్‌లో సులభంగా అర్థమయ్యే రీతిలో తయారు చేసిన బిట్స్ బుక్ లేట్లను ఎంఈఓ విడుదల చేసి ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలన్నారు. పాఠశాలలో అమర్చిన ఐఎఫ్ బి ద్వారా పాఠ్యాంశాలను అందించాలన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల బయలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హరీశ్ రావుకి మహంకాళి వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

నవతెలంగాణ-నంగునూరు



మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 22న శనివారం నిర్వహిస్తున్న మహంకాళి సహిత మాతమ్మ ప్రథమ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను రెడ్డి సంఘ సభ్యులు హైదరాబాదులోని కోకాపేట్ లో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు నివాసంలో ఆహ్వాన పత్రిక అందజేసి, వార్షికోత్సవ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ఎలా లతా కృష్ణ, మల్యాల నర్సింహులు రెడ్డి సంఘం అధ్యక్షులు చల్లారం రాజశేఖర్ రెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షులు చల్లారం రజినీకర్ రెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు చల్లారం దామోదర్ రెడ్డి, నారాయణ రెడ్డి, చల్లారం గాల్ రెడ్డి, చల్లారం శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు

గ్రీన్ ఇండియా ఛాలెంజ్

నవతెలంగాణ-గజ్వేల్



కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ప్రజ్ఞాపూర్‌లోని స్ప్రింగ్ ఫీల్డ్ ఇన్ఫ్రా కాలనీలోని గణపతి దేవాలయ పరిధిలో చెప్యాల రాజేశ్వర్ రావ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటిన జోగినపల్లి సంతోష్ కుమార్ మొక్కలు నాటారు. మొక్కలు నాటడం చాలా ఆనందకరం అని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి వాటిని రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లెపు నవీన్ రావ్, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, బట్టు అంజి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జుబేర్ బాయ్, కాలనీ వాసులు రొట్టెల శ్రీనివాస్, మల్లేశం, హీరో అనిల్, మామిడి సురేష్ గౌడ్, శ్రీకాంత్ రావ్, లింగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్లై ఓవర్ వద్దు పాత రోడ్డు కావాలి

- రంగదాంపల్లి గ్రామస్తులు ఆందోళన
- నిరసన తెలుపుతున్న రంగదాంపల్లి గ్రామస్తులు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్/ సిద్దిపేట

ఎల్కతుర్తి నుంచి రామయంపేట వరకు నిర్మించే హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా రంగదాంపల్లి నుంచి బ్లాక్ ఆఫీస్ వరకు ప్లై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే రంగదాంపల్లి గ్రామ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. సోమవారం స్థానిక రంగదాంపల్లి చౌరస్తా అమరవీరుల స్తూపం వద్ద టెంటు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. సిద్దిపేట పట్టణంలోని మూడో వార్డు రంగదాంపల్లిలోని జాతీయ రహదారిపై బిడ్జి నిర్మాణం చేపట్టవద్దని, ప్లై ఓవర్ వద్దు పాత రోడ్ కావాలంటూ నినాదాలు చేశారు. ఇప్పటికే రైల్వే లైన్‌లో, కాళేశ్వరం ప్రాజెక్టులో తమ భూములు కోల్పోయామని ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం చేస్తే చిరు వ్యాపారస్తులు తమ ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి రూట్ మార్చి హైదరాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి పై ప్లైఓవర్ నిర్మించి ప్రమాదాల అరికట్టాలన్నారు. రంగదాంపల్లి అమరుల చౌరస్తా జాతీయ రహదారిపై నిత్యం వేలాది వాహనాల రాకపోకలు నడుస్తాయని ఈ క్రమంలోనే అమరవీరుల చౌరస్తా వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్- కరీంనగర్ జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



ఎంఎన్ఆర్ఈజీఎస్‌లో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామపంచాయతీ భవనాలు తదితర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో మినీ కాన్ఫరెన్స్ హాల్లో నరేగాలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి భవనాలు తదితర నిర్మాణ పనుల ప్రగతిపై మండలాల వారీగా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ గరిమా అగర్వాల్‌తో కలిసి డీఆర్డీఓ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మౌలిక వసతుల పెంపుదలకు చేపట్టిన సీసీ రోడ్లు, మరుగుదొడ్లు గ్రామపంచాయతీ పవనాలు అంగన్వాడీ భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, పూర్తయిన నిర్మాణాల ఎంబీ రికార్డ్ చేయాలన్నారు. ఇంకా నిర్మాణాలు ప్రారంభించని వాటిని వెంటనే ప్రారంభించి వారం రోజుల్లోగా నిర్మాణ ప్రగతిని చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాస్ రెడ్డి, చిరంజీవి, డీఈలు, అన్ని మండలాల ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుకు కట్టుబడిన కాంగ్రెస్ సర్కార్

- 10 ఏండ్ల కేసీఆర్ పాలనలో మిగులు బడ్జెట్ రాష్ట్రం అప్పుల పాలయ్యింది
- పథకాలపై ప్రజలను చైతన్యం చేస్తూ స్థానిక సమరంలో పార్టీ శ్రేణులు సత్తా చాటాలి
- రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధేశ్వర్

నవతెలంగాణ-వర్గల్

రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా రాష్ట్ర అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు సిద్దేశ్వర్ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాచారం వద్ద మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేసీఆర్ చేసిన పాపానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నెల రూ.ఆరున్నర వేల కోట్లు వడ్డీగా చెల్లిస్తున్నట్లు స్పష్టం చేశారు. సీఎం, ఉప ముఖ్యమంత్రులు దూరదృష్టితో వ్యవహరిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చక్కదిద్ది సాహసోపేత, చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా పంట రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200ల యూనిట్ల లోపు విద్యుత్ సరఫరా, రూ 500 కే వంట గ్యాస్ పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తుండగా, రేషన్ కార్డులు పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కార్యకర్తలు ప్రజలకు వివరిస్తూ కేసీఆర్ చేసిన అవినీతి, అక్రమాలపై చైతన్యం చేయాలని స్పష్టం చేశారు. అంతేగాకుండా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గజ్వేల్ పరిధిలోని 9 మండలాలు, 2 మున్సిపాలిటీలను కాంగ్రెస్ గెలిచేలా ఇప్పటినుండే ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఏ సమస్య తలెత్తినా నేరుగా మీనాక్షి నటరాజన్ దృష్టికి తేవచ్చని సూచించారు. గ్రామాల్లో గాంధీభవన్ రాజకీయాలు కాకుండా పార్టీ నేతలు గ్రామాల్లోనే ఉంటూ ప్రజలతో మమేకమై పనిచేయాలని, తద్వారా ప్రభుత్వం చేపడుతున్న మంచి కార్యక్రమాలు గ్రామాల్లోని రచ్చబండ వద్ద చర్చించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్, మాజీ ఎంపీపీ మోహన్, ఆయా మండలాల బాధ్యులు సందీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిష్టా గౌడ్, శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం.. ప్రమాదాలను అరికడదాం

- సెయింట్ మేరీస్ స్కూల్ ప్రిన్సిపల్ కాటరాయప్ప

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



రోడ్డు ట్రాఫిక్ నియమాలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ కాటరాయప్ప తెలిపారు. సోమవారం సర్వజన ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో రోడ్డు భద్రతాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్‌హై స్కూల్ ఎస్ఎస్‌సీ, సీబీఎస్ఈ విద్యార్థులు ఉపాధ్యాయులచే పాఠశాల మరో ప్రిన్సిపల్స్ విజయ పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించమన్నారు. తల్లిదండ్రులకు మిత్రులకు శ్రేయోభిలాషులకు రోడ్డు భద్రతపై తెలియజేయాలని పేర్కొన్నారు . మైనర్ విద్యార్థులకు వాహనాలను ఇవ్వరాదని,బాటసారి ఎల్లప్పుడు ఫుట్ పాత్ పై నడవాలన్నారు. జీబ్రా క్రాసింగ్ మాత్రమే రోడ్డు దాటవలని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటిస్తూ హెల్మెట్ ధరించి, సీటు బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు తెలియజేయాలనిప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల డ్రైవర్స్, క్లీనర్స్, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

- ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు

నవతెలంగాణ-గజ్వేల్



కరీంనగర్ -మెదక్- నిజామాబాద్-అదిలాబాద్, కాంగ్రెస్ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మద్దతుగా ఎమ్మెల్సీ స్థానానికి పరిశీలకుడైన పీసీసీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు మాట్లాడారు. సోమవారం ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో నిరుద్యోగ విద్యార్థి యువకులకు ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ఉద్యోగులకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ముందస్తు జాబ్ క్యాలెండర్ ప్రకటించామన్నారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేయించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పెద్ద పల్లి ప్రచార సభలో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి ప్రచారం నిర్వహించమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణా రావు, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పీసీసీ కార్యదర్శిలు నాయిని యాదగిరి, గోపాలరావు అడ్వకేట్, గజ్వేల్ మండల అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

రింగ్ రోడ్ అటవీ భూమిలో 28 హెక్టార్ల విస్తీర్ణం

- జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధ్యక్షతన సోమవారం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్ జిల్లాలోని గజ్వేల్, మైలారం గ్రామంలో గల 28 హెక్టార్ల అటవీ భూమిలో నుంచి వెళ్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఫారెస్ట్ రైడ్ యాక్ట్‌లో ఎలాంటి కేసులు నమోదు కాలేదని తెలిపారు. అలాగే జిల్లాలో గల అటవీ భూమి ఉన్న ప్రాంతాన్ని మొత్తం సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అటవీ భూమిలో కొత్త ప్లాంటేషన్, పాత మొక్కలను సంరక్షించడం అందరి బాధ్యత అని తెలిపారు. అటవీ అభివృద్ధిలో స్వచంద సంస్థల బాధ్యత చాలా ఉందన్నారు. పర్యావరణం కలుషితం నుంచి అడవులు మనల్ని రక్షిస్తాయి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్. జోజి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అఖిలేష్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదిదరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్‌లో సోమవారం బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా పాములపర్తిలోని సీతరామాంజనేయ ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, మాజీ జెడ్పీటీసీ యెంబరి రాంచంద్రం యాదవ్, అజీ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసి ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజబోయిన కృష్ణ యాదవ్‌తో కలసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య, నాచారం ఆలయ మాజీ చైర్మెన్ హరిపంతులు, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,గజ్వేల్ మార్కెట్ మాజీ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తి బాబు యాదవ్, తదితరులున్నారు

నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం నంగునూరు మండలంలోని కేసీఆర్ సెంటిమెంట్ దేవాలయమైన కోనాయిపల్లి వెంకటేశ్వర ఆలయంలో మండలానికి చెందిన తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించి స్వీట్లు, పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సొసైటీ చైర్మెన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు గోవిందారం రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

బీఆర్ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. సిద్దిపేట చర్చ్, మసీద్‌ల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణి చేశారు. తెలంగాణ తెచ్చిన నాయకుడు కారణజన్ముడని, తెలంగాణ ప్రజల బాపు కేసీఆర్ అని, నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుకున్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, కౌన్సిలర్స్, యువజన, విద్యార్థి నాయకులు, మహిళ నేతలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ ఉద్యమ సారధి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా జనగామ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పల్లారాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు అనంతుల మల్లేశం, ముస్త్యాల నాగేశ్వరరావు రావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసి పెద్ద చెరువు కట్టపై మొక్కలు నాటారు. ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య ఆధ్వర్యంలో మనోచేతన పాఠశాలలో వికలాంగ విద్యార్థులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణి శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కరుణాకర్, మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి,మాజీ కౌన్సిలర్లు పచ్చి మడ్ల సతీష్ గౌడ్, యాట కనకమ్మ యాదగిరి,ఏఎంసీ మాజీ వైస్ చైర్మెన్ పుర్మ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రాయపోల్

తెలంగాణ ప్రదాత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని రాయపోల్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సయ్యద్ రహీమొద్దీన్, పీఏసీఎస్ చైర్మెన్ వెంకటరెడ్డి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రం,దౌల్తాబాద్ మండల కేంద్రం, ఇందుప్రియాల్ గ్రామంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించి, ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు సత్యం, గ్రామ అధ్యక్షులు కొంగరి స్వామి, వేంపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మల్లేశం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వర్గల్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని సోమవారం గౌరారంలోని అంగన్వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ నేతలు విద్యార్థులకు పండ్లు, స్టడీ మెటీరియల్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కనకరాజు గౌడ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు బాలెడ్డి, నేతలు కొండల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, సద్దాం, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను కొండపాక, కుకునూరు పల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మండలంలోని దుద్దెడ స్వయంభూ శంభు దేవాలయంలో బీఆర్ఎస్ నాయకులు పూజలు నిర్వహించిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బొద్దుల కనకయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్, కిరణ్ కుమార్ చారి, అమరేందర్, గోనె శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఎల్లం, రాజిరెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

జనాల కష్టాలు తెలిసినవాడు, రైతన్నల కష్టాలు తీర్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, ములుగు మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జాంగీర్‌లు అన్నారు. గజ్వేల్ శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రమైన ములుగు కేఎంఆర్ ఫంక్షన్ హల్ లో కేక్ కట్ చేసి ఒకరికిఒకరు తినిపిచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుందన్నారు. అదేవిధంగా ములుగు మండల పరిధిలోని క్షిరసాగర్ గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు ఆదాసు రవి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర యూత్ విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషా, ములుగు మండల జడ్పీటీసీ అంజన్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

తెలంగాణను 9 ఏళ్లలో దేశంలో అభివృద్ధి, సంక్షేమంలో ముందు వరుసలో నిలిపిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కేసీఆర్ 71వ జన్మదినోత్సవం సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి తొగుట పీహెచ్సిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పీహెచ్సి ప్రాంగణంలో మొక్కలు నాటి కేక్ కట్ చేశారు. టపాసులు పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 60 ఏళ్ల తెలంగాణ పోరాటంలో ఎవరికీ సాధ్యం కాని తెలంగాణ సాధన కేసీఆర్ అలుపెరు గని పోరాటంతో సాధ్యమైందన్నారు. అధికారం శాశ్వతం కాదని, చేసిన పనులు జీవితాంతం తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచి పోయాయన్నారు. మండల ప్రజల పక్షాన కేసీఆర్కు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ తెలంగాణ జాతిపిత గా చరిత్రలో నిలిచిపోయాడని సొసైటీ చైర్మెన్ హరి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ హరికృష్ణారెడ్డి, వైస్ చైర్మెన్ కుర్మ యాదగిరి, నాయకులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం గజ్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. అన్నదానం, పాలు, పండ్లు పంపిణీ చేశారు. ప్రతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆరోగ్యంగా కేసిఆర్‌కు మరింత ధైర్యం ఆయుష్షు పోయాలని దేవుని కోరుకున్నట్లు పార్టీ నేతలు మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాజమౌళి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాస శ్రీనివాస్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు బెండ మధు తదితరులు కార్యక్రమాలు నిర్వహించారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి సంబరాలు చేసుకున్నారు.












పంచాయతీల నిర్వహణ భారంగా ఉంది

-నిధుల్ని విడుదల చేయండి
-జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు మురళి



నవతెలంగాణ-దుబ్బాక
పంచాయతీల నిర్వహణ భారంగా ఉందని, గతేడాది ఆగస్టు నుంచి నిధులు లేక పారిశుద్ధ్య నిర్వహణ, నీటి సరఫరా వంటి పనుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని జిల్లా పంచాయతీ కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు మురళి ఆవేదన వ్యక్తం చేశారు. ఐఎంఎఫ్ఎస్ పెండింగ్‌లో ఉన్న చెక్కులను, ట్రెజరీకి అనుసంధానం లేకుండా నేరుగా చెల్లింపులు జరిపే అవకాశం కల్పించాలని కోరారు. నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండల పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సోమవారం దుబ్బాకలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర శర్మ, ఎంపీఓ నరేందర్ రెడ్డిలకు వినతి పత్రాన్ని అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు రఘురామకృష్ణ, వజ్ర పలువురున్నారు.

బయోమెట్రిక్ విధానం అమలు చేయడానికి అడుగులు

-జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్
జిల్లా కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది హాజరు వివరాల నమోదు కోసం బయోమెట్రిక్ విధానం అమలు లోకి తెస్తున్నట్లు జిల్లాకలెక్టర్ ఎం. మను చౌదరి సోమవారం తెలిపారు. బయోమెట్రిక్ యంత్రాల ఫిట్టింగ్ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశించి జిల్లా అధికారుల నుండి కింద స్థాయి సిబ్బంది వరకు బయోమెట్రిక్ విధానంలో హాజరు నమోదు చేసుకునేందుకు, ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పనులు పూర్తి చెయ్యాలని ఈడిఎం.ఆనంద్ కి తెలిపారు.

కేసీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పల్లా



నవతెలంగాణ-చేర్యాల
బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును సోమవారం ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధినేతకు పుష్పగుచ్చం అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్టులపై దాడి హేయమైన చర్య

-దాడికి పాల్పడినవారిని శిక్షించాలి
-టీయూడబ్ల్యూజే(ఐజేయూ)తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగల సాయి



నవతెలంగాణ-తొగుట
జర్నలిస్టులపై దాడి చేయడం హేమమై న చర్య అని జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ ప్రజా సమస్యలను కృషి చేస్తున్న వారిపై దాడి చేయడం సమంజసం కాదన్నారు. జర్నలిస్టు పరమేశ్వర్ పై దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నాలని కోరారు.

నిరుద్యోగులకు అండగా ఉంటా

-మచ్చ శ్రీనివాస్



నవతెలంగాణ-దుబ్బాక
విద్యార్థి, ఉద్యమ నాయకుడిగా నిరుద్యోగుల కష్టాలు తెలిసిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని, నిరుద్యోగులకు అండగా ఉంటానని కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి మచ్చ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. సోమవారం దుబ్బాక పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రయివేటు కళాశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనకు మొదటి ప్రాధాన్యతను అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పీఏసీఎస్ వైస్ చైర్మెన్ కాల్వ నరేష్, కాంగ్రెస్ నాయకులు తునికి సురేష్ పలువురున్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



నవతెలంగాణ-కొండపాక
యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ అన్నారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లిలో జరిగిన టీపీఎల్ తిమ్మారెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా విజేతలకు కప్ అందజేశారు. ఎస్సై మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని ఏదైనా లక్ష్యాన్ని ఎంచుకొని ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. క్రికెట్ కిట్టు ఇప్పించి టోర్నమెంట్‌కు సహకరించిన గ్రామానికి చెందిన కూరెల్ల గోవర్ధన్ రెడ్డిని ఎస్ఐ అభినందించారు. ఈ టోర్నీలో 18 జట్లు పాల్గొనగా తిమ్మారెడ్డిపల్లి జట్టు కప్పు కైవసం చేసుకుంది. కార్యక్రమంలో సింగోజు భగవాన్, బాలకృష్ణ చారి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి భూంపల్లి యువత చేయూత

-కార్మికుడికి చేయూతని అందించిన యువత



నవతెలంగాణ-మిరుదొడ్డి
భూంపల్లి గ్రామానికి చెందిన అతికం భాలమణి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ యువత వారికి ఆర్థిక సాయం అందించారు. మృతురాలి భర్త ఏదుల్లా గౌడ్ ఆటో నడుపుతూ ఆయన కుటుంబాన్ని పోషించేవాడు ఆయన పరిస్థితి దీనంగా ఉండడంతో యువత గమనించి ఆయన కుటుంబానికి రూ.30వేలు ఆర్థిక సాయంతో పాటు 50 కిలో బియ్యాన్ని అందించారు. గ్రామ యువకులు ఐక్యమై పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం చాల గొప్ప విషయంగా గ్రామ ప్రజలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడ్ల ప్రభాకర్,కృష్ణహరి, లెనిన్ రాజు, పర్శరాంలు, కిషన్, గణేష్, రామస్వామీ, గోవర్ధన్ స్వామీ, గ్రామ యువత పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీఈవో



నవతెలంగాణ-నంగునూరు
నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సోమవారం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి.రమేష్ తనిఖీ చేశారు. మండలంలోని సమస్యలను ఎంపీడీఓ లక్ష్మప్పను అడిగి తెలుసుకు న్నారు. జిల్లా ప్రజా పరిషత్ పర్యవేక్షకులు ఇఫ్తాకార్, సీనియర్ సహాయకులు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యాలయ సిబ్బందికి సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, సూపరింటెండెంట్ ప్రభాకర్ రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేత



నవతెలంగాణ-కోహెడ
కోహెడ గ్రామంలో పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు సోమవారం సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పెరిగిపోయిన దోమల నివారణ, నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డుకు ఇరువైపుల మట్టి పోసేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడాలని, చెరువుల్లో మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయివేట్ వ్యక్తులు అక్రమ రవాణా చేస్తున్నారని సంబంధిత విషయాలపై వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించే వెంటనే చేస్తామని హామి ఇచ్చినట్లు తెలిపారు.


పాముకాటుతో ఆవు మృత్యువాత



నవతెలంగాణ-కోహెడ
మండలంలోని చెంచల్ చెర్వుపల్లి గ్రామానికి చెందిన గౌరబోయిన సురేష్ రైతు పాడి ఆవు ఆదివారం పాముకాటుకు గురై మృత్యువాత సంఘటన చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం సోమవారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్ళగానే పాడి ఆవు పాము కాటుకు గురై మృత్యువాత చెందిందని బోరున విలపించాడు. సుమారు రూ.50 వేల విలువచెసే రైతు మృత్యువాత చెందడంతో ప్రభుత్వం బాధితుడిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

నిర్వహణ లేక.. అధ్వానంగా ఆహ్లాదం!







ఆహ్లాదం, ఆరోగ్యాన్ని పంచాల్సిన చిల్డ్రన్స్ పార్కు నిర్వహణ లేక విరిగిపోయిన, ఊడిపోయిన పరికరాలతో అధ్వాన్నంగా మారింది. తుప్పు పట్టిన ఆట పరికరాలు, వాటి చుట్టూరా ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్ర వాతా వరణం తలపిస్తోంది. పిల్లలతో సరదాగా కాసే పు గడపాలని వస్తున్న తల్లిదండ్రులకు నిరాశే మిగులుతుంది.

నవతెలంగాణ-దుబ్బాక
సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ కేంద్రంలోని రామసముద్రం చెరువు కట్టపై 2016 లో "సుందరీకరణ" పేరిట పనులు చేపట్టారు. అందులో భాగంగా 2019లో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్‌ను అప్పటి ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి ప్రారంభించారు. పట్టణంలోని చిన్నారుల ఆటవిడుపు కోసం ప్రత్యేకంగా ఓ "ప్లే జోన్" ను ఏర్పాటు చేశారు.

కళావిహీనంగా..
చిన్న పిల్లలు సరదాగా గడిపేందుకు గుర్రపు బొమ్మ, ఉయ్యాల, జంట బల్ల, జారుడు బల్ల వంటి ఎన్నో ఆట పరికరాలను బిగించారు. అయితే గత రెండేళ్లుగా పరికరాలన్నీ ఊడిపోయి. కళావిహీనంగా కనబడుతున్నాయి. దీంతో ఎంజాయ్ చేద్దామని తమ పిల్లల్ని వెంట తీసుకొచ్చిన తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మెయింటెనెన్స్ లేక...
రూ.50 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కు సిబ్బంది లేక మెయింటెనెన్స్ చేయకపోవడంతో మూలన పడింది. చిల్డ్రన్స్ పార్క్ చుట్టూరా ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలు పెరిగాయి. ఆహ్లాదాన్ని పంచే పూలు, పండ్ల మొక్కలు లాంటివి లేకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. సీసీ కెమెరాలు లేకపోవడంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. అటు పక్కనే ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలు సైతం పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. మున్సిపల్ అధికారుల తీరుపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆరో గ్యాన్ని, ఆహ్లాదాన్ని పంచే ప్లే జోన్, ఓపెన్ జిమ్ పరికరాల్ని బాగు చేయకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మున్సిపల్ అధికారులు ఇకనైనా స్పందించి మరమ్మతులు చేయించాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

కందుల కొనుగోళ్లలో ఇంత నిర్లక్ష్యమా..!

-మార్కెట్ ఎదుట రైతు ఐక్యత సంఘ నాయకుల నిరసన

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్
హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్‌లో కందుల కొనుగోల్లు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, వెంటనే మార్కెట్‌కు తీసుకు వచ్చిన కందులను కొనుగోలు చేపట్టాలని రైతు ఐక్యత సంఘ నాయకులు మార్కెట్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టపడి పంటలు పండించి మార్కెట్లో ప్రభుత్వ మద్దతు ధరకు రూ.7550 లకు అమ్ముకుందామని వస్తే ఆన్లైన్ లేదని తిప్పలు పెడుతున్నారన్నారు. గతంలో ఒక ఎకరంకు 6 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేశారని. గత నిబంధనలు తీసివేయడంతో మూడు క్వింటలకంటే ఎక్కువ పండిన కందులు ప్రయివేట్ వ్యాపారస్తులకు అమ్మితే రూ.5వేల కే కొనుగోలు చేస్తున్నారని అన్నారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోని కంది రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు ఐక్యత సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్, తోట సమ్మయ్య శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌వి.శ్రీకాంత్



నవతెలంగాణ-సిద్దిపేట
విద్యార్థులను చితకబాదిన శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్వి శ్రీకాంత్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం అయన మాట్లాడుతూ.. టీచర్లు చితకబాదు తున్నారని శ్రీ చైతన్య విద్యార్థులు రోడ్డుపై నిరసన తెలుపగా, తమకు సమాచారం అందడంతో పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో, వారి తల్లిదండ్రులతో, పాఠశాల సిబ్బందితో మాట్లాడినట్లు తెలిపారు. వంగ నాగిరెడ్డి కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులను ఏజీఎం మధు అసభ్య పదజాలంతో తిడుతూ, విపరీతంగా కొడుతున్నాడని, ఈ విషయం బయటకు చెప్తే చంపేస్తానని భయభ్రాంతులకు గురి చేస్తున్నా డని విద్యార్థులు తెలిపినట్లు తెలిపారు. విద్యార్థులను ఎలా కొడుతారని ప్రశ్నించినట్లు తెలిపా రు. సమస్యలు ఉంటే విద్యార్థుల తల్లిదం డ్రులకు సమాచారం ఇవ్వాలని, కానీ పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. పట్టణంలో ఉన్న నాలుగు బ్రాంచిలకు చెందిన విద్యార్థులను ఇదే భవనం హాస్టల్ ఉంచుతున్నారని అన్నారు. కనీసం పాఠశాల బోర్డు కూడా పెట్టకుండా గుట్టుగా పాఠశాలను ఏ విధంగా నిర్వహిస్తారని మండిపడ్డారు. తక్షణమే జిల్లా డీఈఓ శ్రీచైతన్య పాఠశాలను తనిఖీ చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బేడీలు వేస్తుంటే.. ట్రంప్ మర్యాదలంటారా..?

- కుల మతాల పేరిట లబ్ధి పొందుతున్న బీజేపీ
- డీసీసీ అధ్యక్షులు నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్
భారతీయులకు బీడీలు వేసి తన్ని తరిమేస్తుంటే ప్రధాని నరేంద్ర మోడీకి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మర్యాదలంటూ బీజేపీ ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఆయన గజ్వేల్‌లో మీడియాతో మాట్లాడుతూ.. లక్షలాది రూపాయల అప్పుచేసి అమెరికా వెళుతున్న యువత, విద్యార్థులపై కొత్త అంక్షలు విధిస్తూ వేధిస్తున్న ట్రంప్ ప్రభుత్వాన్ని నిలదీయాల్సింది పోయి అమెరికాకు వత్తాసు పలకడం ఆ పార్టీ నైజాన్ని బయట పెడుతోందని ఆక్షేపించారు. కుల గణన చేపట్టి రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక నిర్ణయం తీసుకోగా, జనగణన చేపట్టాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ ను రాహుల్ గాంధీ కులం, మతం పేరిట విమర్శలు చేస్తున్నట్లు ఆరోపించారు. దేశాన్ని అప్పులపాలు చేసిన బీజేపీ రూ.125 లక్షల కోట్ల అప్పును దేశ ప్రజల నెత్తిన రుద్దినట్లు చెప్పారు. అలాగే రాష్ట్రంలో కుల గణనలో పాల్గొనని బిఆర్ఎస్ నేతలు తప్పుల తడకగా ఉందని పేర్కొనడంతో పాటు బీసీలను తప్పుదో పట్టించే విధంగా మాట్లాడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

25 రోజులు కాలే.. సీసీ రోడ్డు పగిలే..



నవతెలంగాణ-అక్కన్నపేట
మండలంలోని మల్ చెరువు తాండా గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యత లేకుండా చేశారని మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులతో కలిసి పంచాయతీ రాజ్ ఏఈకి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బైకాని శ్రీనివాస్ అనే వ్యక్తి ఈ రోడ్డు కాంట్రాక్ట్ తీసుకొని నాణ్యత ప్రమాణాలు లేకుండా నిర్మించారన్నారు. కనీసం 25 రోజులు కూడా కాకముందే రోడ్డు పగుళ్లు వచ్చిందని తెలియజేశారు. అంతేకాకుండా శ్రీనివాస్ అనే వ్యక్తి గతంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా చేసి దాదాపు రూ.10 లక్షలు అవకతవకలు చేసినట్లు ఆరోపించారు. మంత్రితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని చెబుతూ తూతు మంత్రంగా రోడ్డు నిర్మాణాలు చేపడుతూ, ప్రశ్నించిన వారిని బెదిరిస్తున్నారన్నారు. వెంటనే ఈ రోడ్డు నిర్మాణం నాణ్యత విషయంలో విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో రంగా, గోపాల్, రాజు, రవీందర్, ఉన్నారు.

పల్లె దవాఖాన డాక్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ పాల్వాన్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్
జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి స్థానిక కార్యాలయంలో పల్లె దవాఖాన డాక్టర్స్ అసోసియేషన్ క్యాలెండర్‌ను వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్ సోమవా రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె డాక్టర్లు సమయ పాలన పాటించి పల్లె ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకెళ్లాలని వైద్య సేవలో ఎలాంటి అలసత్వాన్ని ప్రదర్శించరాదని తెలిపారు. ఈ కార్యక మంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ నారా యణరావు, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్, ఇన్చార్జ్ ఏవో డెమో నవీన్ రాజ్ కుమార్, సిద్దిపేట జిల్లా పల్లె దవాఖాన డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షు లు డాక్ట ర్ శ్రీనివాస్, అసోసియేటర్ ప్రెసిడెంట్ అజయ్, మై త్రి, డాక్టర్ అఖిల డాక్టర్ ఉమా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్‌రెడ్డిని గెలిపించండి



నవతెలంగాణ-కోహెడ
ఉమ్మడి మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నాడి జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్‌రెడ్డి గెలుపుతోనె సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా నెరవేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ప్రాధాన్యం ఇవ్వని బీజేపీని పట్టభద్రులు ప్రశ్నించాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభతోనే ఉజ్వల భవిష్యత్



నవతెలంగాణ-దౌల్తాబాద్
విద్యార్థులు కనబరిచే ఉత్తమ ప్రతిభతోనే ఉజ్వల భవిష్యత్ నిర్మాణం అవుతుందని మలబార్ గోల్డ్ గ్రూప్ అధినేత భాస్కర్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రం ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు మలబార్ గోల్డ్, డైమండ్స్ గ్రూప్ మెరిట్ స్కాలర్ షిప్ అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన 12 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ.8 వేల చొప్పున నగదు పారితోషికం అందజేశారు. విద్యార్థులు మెరిట్ స్కాలర్షిప్ అందుకునేందుకు ప్రోత్సాహించిన కళాశాల ప్రత్యేకంగా అభినందించారు. మలబార్ గోల్డ్ డైమండ్ గ్రూప్ వారిని కళాశాల ప్రధానోపా ధ్యాయులు మధు శ్రీవత్సవ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కళాశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, సిద్దిపేట బాలికల కళాశాల ప్రధానోపాధ్యాయులు హిమబిందు, కళాశాల అధ్యాపకులు నాగేశ్వరరావు, భాగ్యమ్మ, అమూల్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్కన్నపేట ఎంపీఓను సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-అక్కన్నపేట
అక్కన్నపేట ఎంపీఓను సస్పెండ్ చేయాలని భారత ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సంతోష్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులను ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు కూడా తీసుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా పలు గ్రామపంచాయతీలో అవకతవకలు జరిగిన విచారణ విషయంలో వెనకడుగు వేస్తున్నారన్నారు. గ్రామస్తులతో సంబంధాలు లేకుండా గ్రామపంచాయతీలో సభలు నిర్వహిస్తూ తానే రాజు తానే మంత్రిలా వ్యవహరిస్తున్నారని తెలియజేశారు. కపూర్ నాయక్ తండాలో జరిగినటువంటి ఒక సమావేశంలో తండా ప్రజలకు తెలియకుండానే పలు విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ఒక మండలాధికారిగా ఉండి సొంత నిర్ణయాలు తీసుకోవడాన్ని ప్రగతిశీల యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తోందని ఆరోపించారు. ఇదే విషయమై ఎంపీవో మోహన్ వివరణ కోరగా నేను ఏదైనా తప్పు చేసి ఉంటే ఆయన నిరూపించాలన్నారు. నా విధుల పట్ల అసభ్యంగా ఆయన ప్రవర్తించారని, అలాంటి తప్పుడు ఆరోపణలు చేసే వారిని నేను పట్టించుకోనని సమాధానమిచ్చారు.

ఇసుక అక్రమ రవాణకు అడ్డుకట్ట

- తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి
- తోటపల్లి,గాగీల్లపూర్ శివారుల్లో వాగుకు గుంతల తవ్వకం



నవతెలంగాణ-బెజ్జంకి
మండలంలో ఇసుక అక్రమ రవాణకు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి అడ్డుకట్ట వేశారు. మండల పరిధిలోని తోటపల్లి, గాగీల్లపూర్ గ్రామ శివారుల్లోని మోయతుమ్మెద వాగు నుంచి ఇసుక అక్రమ రవాణను నియంత్రించేల వాగులోకి వాహనాలు చొరబడకుండా దారులకు ఇరువైపుల జేసీబీ యంత్రం సహాయంతో తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఎస్ఐ శంకర్ రావు, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో గుంతలు తవ్వించారు. ఇసుక అక్రమ రవాణకు పాల్పడితే కఠినంగా చట్టపరమైన చర్యలు చేపడుతామని తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

నిరుపేద దళిత కుటుంబానికి ఆపన్నహస్తం

- తండ్రిని కోల్పోయిన చిన్నారులకు రూ.72వేల పోస్టల్ డిపాజిట్లు అందజేత
- మాజీ మార్కెట్ కమిటీ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్
అనేక త్యాగలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యలు, ఆకలి చావులు ఉండకూడదని వ్యవసాయాన్ని పండగగా మార్చాలని పదేళ్ళు మాజీ సీఎం కేసీఆర్ రైతులకు అండగా నిలచారని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆపదలో ఉన్న దళిత కుటుంబానికి రూ.72 వేల పోస్టల్ డిపాజిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద దళిత రైతు బండారి రవీందర్ గత పది రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. రవీందర్‌కు భార్య అనిత 6సంవత్సరాల లోపు ముగ్గురు కుమార్తెలు స్నేహిత, లౌక్యశ్రీ, రిశిక, ఉన్నారన్నారు. రవీందర్ తండ్రి మల్లయ్య సైతం మరణించడంతో ఆ కుటుంబంలో మగదిక్కు లేకుండా పోయిందన్నారు. దీనావస్థలో ఉన్న ఈ కుటుంబానికి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సామజిక సేవా కార్యక్రమంలో ముగ్గురు చిన్నారులకు ఒక్కొక్కరికి రూ. 24వేల చొప్పున పోస్టల్ డిపాజిట్ చేసి ఆ బాండ్లను చిన్నారులకు అందించారన్నారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, వైస్ చైర్మెన్ జక్కియొద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, సినియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పలు ఉపాధ్యాయ సంఘాలు వంగకు మద్దతుగా తీర్మానం



నవతెలంగాణ-సిద్దిపేట
సిద్దిపేటలోని పీఆర్టీయూ భవన్‌లో పీఆర్టీయూ జిల్లా శాఖ అధ్యక్షులు మల్లు గారి ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వంగ మహేందర్ రెడ్డి గెలుపు కోసం మద్దతిస్తున్న పలు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం, టీఆర్టీఎఫ్, భాషోపాధ్యాయ సంఘం, తెలంగాణ గజిటెడ్ లెక్చరర్ల సంఘం, ఆర్ యూపీపీ తెలంగాణ, మోడల్ స్కూల్స్, కేజీబీవీ, ఎస్సీ ఎస్టీ, పేటా టిఎస్ సంఘం ఉపాధ్యాయులు వంగ మహేందర్ రెడ్డికి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, జిల్లా గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ ఖరీముద్దీన్, భాషోపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కృష్ణ, పేట టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరికిషన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యలయం వద్ద ఇసుక వేలంపాట

నవతెలంగాణ-నంగునూరు
అక్రమంగా, ఏలాంటి అనుమతి లేకుండ రవాణా చేస్తున్న ఇసుకను పట్టుకొని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిల్వయుంచబడిన ఇసుకను నేడు వేలం పాట నిర్వహించనున్న ట్లు తహసీల్దార్ జి.సరిత తెలిపారు. నిల్వయుంచబడిన ఇసుకను బహిరంగ వేలం వేయుటకు గాను నేడు (మంగళ వారం) ఉదయము 11.30 గంటలకు తహసీల్దారు కార్యాల యం నంగునూరు వద్ద వేలం వేయబడుతుందని తెలిపారు.

2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాఠశాలలు కేటాయింపు



నవతెలంగాణ-దౌల్తాబాద్
రాష్ట్ర ప్రభుత్వం 2008 డీఎస్సీ ఉపాధ్యాయ అభ్యర్థులకు పోస్టులు కేటాయించడంతో దౌల్తాబాద్ మండలంలో నలుగురు ఉపాధ్యాయులకు పాఠశాలలు కేటాయించడం జరిగిందని దౌల్తాబాద్ మండల విద్యాధికారి గజ్జల కనకరాజు అన్నారు. సోమవారం మండల కేంద్రం ఎంఈఓ కార్యాలయంలో వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని అప్పాయిపల్లి పాఠశాలకు సంధ్య, గొడుగుపల్లి పాఠశాలకు నవీన్ కుమార్, మాచిన్ పల్లి పాఠశాలకు శ్రీనివాస్, మమ్మద్ షాపూర్ పాఠశాలకు గౌరీ శంకర్ లను కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, ఇందుప్రియాల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అఫ్జల్ హుస్సేన్, మండల వనరుల కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ జన్మదినం సందర్భంగా పేదలకు ఆసరా



నవతెలంగాణ-మర్కుక్
మాజీ సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు ఆసరాగా అందజేసి బాసటగా నిలిచారు. మర్కుక్ మండల కేంద్రానికి చెందిన నాంచిగారి నవనీతకు రూ.10 వేలు, లింగని లక్ష్మి రూ.10వేలు, గర్జకుంట రేణుకకు రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిన నాయకుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రామచంద్రం, మాజీ ఎంపీపీ పాండు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులున్నారు

టీపీసీసీ కార్యదర్శి సందీప్ రాజ్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-రాయపోల్

టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దాడిగా నందీప్ రాజ్ జన్మదినం సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు పుర్ర నర్సింలు, ఎక్కాల వెంకటేశం తెలిపారు. సోమవారం వారాసిగూడ సికింద్రాబాద్ సందీప్ రాజ్ నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కేసీఆర్ వాహనంపై పూల వర్షం



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా మర్కుక్ మండల వ్యాప్తంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని పాములపర్తి సమీపంలో ఓ ప్రయివేట్ లయోలా గార్డెన్‌లో నిర్వహించిన ఓ పత్రిక ఎడిటర్ కుమారుడి వేడుకలకు సోమవారం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రం నుంచి బయలుదేరారు. పాములపర్తి వద్ద పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డు పొడవున కేసీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. గులాబీ పూలతో ఆయన వాహనంపై పూల వర్షం కురిపించారు. వాహనంలో అభివాదం చేసుకుంటూ వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ తాండ పాండు గౌడ్ మేకల కనకయ్య, తదితరులున్నారు.

అరుణాచలంలో ప్రత్యేక పూజలు

-గజ్వేల్ మాజీ జడ్పీటీసీ పంగ మల్లేశం

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్/ గజ్వేల్



తెలంగాణ జాతిపిత తెలంగాణ మొట్టమొదటి సీఎం కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గజ్వేల్ మాజీ జెడ్పీటీసీ పంగ మల్లేశం అరుణాచలం క్షేత్రంలో మహాగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని మళ్ళీ త్వరలో తెలంగాణ ముఖ్యమంత్రి చూడాలని వేడుకున్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను తీర్చాలని అరుణాచల ఈశ్వర భగవంతుని సన్నిధిలో కోరుకున్నారు.

ఇట్లయినా కలిసిండు..



నవతెలంగాణ- గజ్వేల్

సార్ ఇట్లా అయినా కలిసిండు. మొఖం చూడక ఏడాది దాటింది. సోమవారం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపేందుకు గజ్వేల్ నియోజకవర్గం కాకుండా ఉమ్మడి మెదక్ జిల్లాల నుంచి ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్లు, మాజీ ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో మర్కుక్ మండలం ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి దారులు పట్టారు. ఇప్పుడైనా కలిసిండు.. సార్ను చూడక చాలా రోజుల అంటూ అందరూ చర్చించుకోవడం కనిపించింది. మతులాబు ఏముందో కానీ ప్రతి కార్యకర్తతో ఫోటోలు దిగారు. ఒక్కరోజే నాలుగైదు వేల మంది వ్యవసాయ క్షేత్రానికి బారులు తీరడంతో ఆ గ్రామాలన్ని ఒక్కసారి అవక్కయ్యాయి. కొందరు అధికార పార్టీ చెందిన నాయకుల సైతం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చి వరుసలో నిలబడి చెప్పిపోయినట్లు స్థానికులు చెప్తున్నారు. ఏది ఏమైనా గజ్వేల్ నియోజకవర్గం కార్యకర్తలకు ఆయన జన్మదిన సందర్భంగా కలవడంతో కార్యకర్తలు, నాయకులలో జోష్ నిండిందని చెప్పాలి.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ







నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోనీ పోసన్ పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. సోమవారం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ప్రధానోపాధ్యాయులుగా ఎర్ర వైష్ణవి, జిల్లా విద్యాశాఖ అధికారిగా వంగలి మధుప్రియ, మండల విద్యాశాఖాధికారిగా బండోజు అజయ్ చారి, పీఈటీలుగా రాజ్ కుమార్ లోకేష్‌లు వ్యవహరించారు. అటెండర్‌గా జె.భరత్, సిహెచ్ భాను వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్నే వెంకయ్య , పాఠశాల శాశ్వత దాత రమేశ్ గుప్త, ఉపాధ్యాయులు మంతపురి రామకిషన్ , మాడుగుల శివరాజం, కోణం చంద్రం, ముస్త్యాల అశోక్, గజవెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్ధిపేట/ సిద్ధిపేటరూరల్

ప్రాథమిక పాఠశాల రంగదాంపల్లి పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి మాట్లాడుతూ.. ఉన్నత విలువలు, క్రమశిక్షణ పాఠశాలలోనే పిల్లలు అలవర్చుకోవాలని, అప్పుడే సమాజం బాగుపడుతుందన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. డీఈఓగా సహజ, ఎంఈఓగా గ్లోరీ, ఎంఈఓగా సంజన, ప్రధానోపాధ్యాయురాలుగా హరిప్రియ, ఇతర పిల్లలు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, పద్మ, అనిల్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

బండారుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. స్వయం పాలన దినోత్సవంలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా అక్షయ, పీఈటీగా రేవంత్, ఉపాధ్యాయులుగా రష్మిత, స్పంద న, ప్రణీత్, సాయి హర్షిత్, విశ్వానంద్, అభిమన్యు, కిరణ్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, హనుమంతు, రామచంద్రారెడ్డి, ఆరాధన, ,పుష్పలత లు వారిని పర్యవేక్షించారు.

మల్లన్న ఆలయ ముఖద్వారం ప్రారంభించిన రణం శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-దౌల్తాబాద్

మల్లికార్జున స్వామి దేవాలయానికి ఏర్పాటు చేసిన ముఖ ద్వారంను ప్రారంభించడం జరిగిందని బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ బీసీ సమన్వయకర్త రణం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సోమవారం మండలం మాచిన్ పల్లి గ్రామంలో మల్లికార్జున దేవాలయానికి అడప స్వామి, అడప రమేష్, అడప యాదగిరిల సహకారంతో రూ.10 లక్షలతో నిర్మించిన ముఖ ద్వారంను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతరతో పాటు కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఈ ముఖ ద్వారం ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. ఎక్కడ స్థిర పడ్డ గ్రామాన్ని మర్చిపోకుండా మల్లికార్జున స్వామి ఆలయానికి ముఖ ద్వారం ఏర్పాటు చేసిన వారిని రణం శ్రీనివాస్ గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భూషణం, మాంమిడ్ల నాగరాజు, నర్సింలు, రాంచందర్ గౌడ్, లక్ష్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ముగిసిన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలోని తోకల కొండపై వెలసిన సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. భజన మండలిచే సంకీర్తనలు, సామూహిక కుంకుమార్చనలు, స్వామి వారికి అర్చన, సుదర్శన హవనం, పూజలు నిర్వహించారు. సోమవారం స్వామివారి కళ్యాణ మహోత్సవంతో ముగింపు వేడుకలు నిర్వహించారు. వేదపండితులు హాజరై కరతాల ధ్వనులతో సీతా రాముల కళ్యాణం జరిపించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మేన్, సోసైటీ చైర్మేన్ కోల రమేశ్ గౌడ్ స్వామివారి కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



ఆసుపతిత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తూప్రాన్ ఎస్ఐ జి.శివానందం

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మండలంలోని మల్క్యాపూర్ గ్రామానికి మామిండ్ల కనకరాజు (30) అప్పుల బాధతోయ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ జి.శివానందం తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మల్క్యాపూర్ గ్రామానికి చెందిన మామిండ్ల వెంకటరాములు భార్య కమలమ్మ ,కొడుకు మామిండ్ల కనకరాజు, కూతురు శ్యామల, కోడలు రేణుక లు అందరూ కలిసి ఉమ్మడిగా ఉంటూ వ్యవసాయం చేస్తూ జీవితం జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలోనే మామిండ్ల కనకరాజుకు అప్పులు ఎక్కువగా ఉండడంతో బయట వ్యక్తుల వద్ద తీసుకువచ్చిన అప్పులు కట్టలేని పరిస్థితిలో ఉన్నానని, అప్పుడప్పుడు కుటుంబ సభ్యులతో చర్చించేవాడన్నారు. అప్పులు కట్టకపోవడంతో పరువు పోతుందని భయపడుతూ, బాధపడుతుండే వారని తెలిపారు. అప్పుల భయంతో ఫిబ్రవరి 9వ తేది రాత్రి 11 గంటల సమయంలో పొలం దగ్గరికి వెళ్లి గుర్తుతెలియని పురుగుల మందు తాగాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులు అతన్ని సిద్దిపేట జిల్లాలోని లక్ష్మక్కపల్లి లో ఉన్న ఆర్వీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ కొన్ని రోజులు చికిత్స పొందారు. ఆరోగ్యం కొద్దిగా కుదుటపడిందని తిరిగి ఇంటికి తీసుకువచ్చారు.ఆ తర్వాత ఆదివారం మళ్ళీ అనారోగ్యంగా ఇబ్బంది పడడంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కనకరాజు మరణించారు. మృతుడి తండ్రి వెంకటరాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి.శివానందం తెలిపారు.

నందిగామ శివాలయంలో ఏడవ వార్షికోత్సవం

నూతనంగా ధనలక్ష్మి విగ్రహ ప్రతిష్ట



నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నందిగామ గ్రామంలో గల శివాలయంలో శివపార్వతుల 7 వ కల్యాణ మహోత్సవం, ధనలక్ష్మి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. సకల జనహితం శివమయం అనే సంకల్పంతో ప్రతి సంవత్సరం గ్రామంలో శివాలయం ఏర్పాటు చేసుకొని కళ్యాణ మహోత్సవ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం నూతనంగా ధనలక్ష్మి మాతను ప్రతిష్టించి కొలుచుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం అధ్యక్షులు బలిజ ప్రవీణ్, సభ్యులు బలిజ మహేందర్, ఆకుల రాములు, ఆకుల రమేష్, ఆకుల రాజు, బలిజ సిద్ధ రాములు, బాజశేఖర్, నాలం నాగ గౌడ్, గెల్లు బుచ్చయ్య, ఎడ్ల అంజిరెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మ గుడి వద్ద షెడ్డు నిర్మాణం

స్వంతంగా నిర్మిస్తున్న పబ్బ మహేష్ గుప్త.



నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేటలో వెలసిన శ్రీదుర్గమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం జిల్లా పరిషత్ మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, శివ్వంపేట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త తన స్వంతంగా రూ.10 వేలతో రేకుల షెడ్ ఏర్పాటుకు సోమవారం శంకుస్థాపన చేశారు .ఈసందర్భంగా మహేష్ గుప్త మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం తప్పకుండ అందిస్తానన్నారు. అడిగిన వెంటనే కాదనకుండా దుర్గమ్మ ఆలయం వద్ద రేకుల షెడ్ నిర్మింపజేస్తున్న మాజీ జడ్పీటీసీ మహేష్ గుప్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ బాసంపల్లి రామగౌడ్, రాజీపేట పద్మ వెంకటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, దొడ్ల అశోక్, కోవూరి వెంకటేష్, ముయ్యడి సింహం, తదితరులు పాల్గొన్నారు.